सत्यमेव जयते

భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# నాయకత్వ అభివృద్ధి ప్యాకేజి

**(Leadership Package)**

విద్య మా హక్కు

సమగ్ర శిక్షా

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

సమగ్రశిక్షా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**2020**

# పాఠశాల నాయకుల అభివృద్ధి కార్యక్రమం

## (Leadership Package)

### ప్యాకేజి – ఉపోద్ఘాతం

భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం ద్వారా ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల / పాఠశాల నాయకుల, ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణం కొరకు పాఠశాల విద్యలో నాణ్యతను పెంచడానికి / మెరుగు పరచడానికి సమీకృత ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాన్ని రూపకల్పన చేసింది. ఈ జాతీయ స్థాయి కృషికి 'నిష్ఠ' అని పేరు పెట్టారు. (National Initiative for School Heads and Teachers Holistic Advancement) ఈ కార్యక్రమాన్ని పాఠశాల నాయకుల మరియు ఉపాధ్యాయుల సమగ్ర వికాసం అని పేరు పెట్టారు. పేరులో సూచించినట్లు ఈ కార్యక్రమం గుణాత్మక విద్యను అభివృద్ధి చేయడానికి పాఠశాల నాయకుల ఉపాధ్యాయుల విషయాంశాలు మరియు బోధనా నైపుణ్యాల విభిన్న అంశాలలో సామర్థ్యాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో రూపకల్పన చేశారు. ప్రప్రథమంగా విద్యార్థిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థి కేంద్రీకృత అభ్యసన పరిస్థితులు గుణాత్మకంగా ఉండేవిధంగా ఉపాధ్యాయులు, పాఠశాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత కార్యనిర్వాహకులు మరియు విద్యావ్యవస్థలోని భాగస్వాములందరి సామర్థ నిర్మాణాన్ని ఒకే గొడుగుకిందకి తెచ్చి "నిష్ఠ" శిక్షణ రూపకల్పన చేసారు. దీనివల్ల పాఠశాలలలోని ఉపాధ్యాయులందరూ సమిష్టిగా, జట్లుగా ఒకరికొకరు సహకరించుకుంటూ పాఠశాలల్లో సానుకూల మార్పులకు ప్రణాళికలు రచిస్తూ అమలు చేస్తూ సవాళ్ళను అధిగమిస్తూ ఆశించిన ఫలితాలు సాధిస్తారు.

ఈ శిక్షణ కార్యక్రమం ఆరురోజుల కాలవ్యవధిలో నిర్వహించాలని రూపకల్పన చేశారు. ఇందులో మొదటి ఐదురోజుల ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ ఇచ్చి సామర్థ్యనిర్మాణం చేస్తారు. అయితే 5 వ రోజు ఎలిమెంటరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, వ్యవస్థాగత అధికారులను 5వ రోజు, 6 వ రోజు శిక్షణ కొరకు ఆహ్వానిస్తారు. గతనాలుగు రోజులుగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమంలో 5వ రోజు కొనసాగుతారు. ఈ అంశమే ఈ సామర్థ్య నిర్మాణ కార్యక్రమం ప్రత్యేకత. పాఠశాల వ్యవస్థలోని భాగస్వాములందరూ (ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమగ్రశిక్షా సెక్టోరియల్ అధికారులు, ఉపవిద్యా శాఖాధికారులు, మండల విద్యాధికారులు, డి.ఎల్.ఎం.టీ.లు మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు) పాఠశాలలలో ప్రమాణాల పెరుగుదలకు, గుణాత్మక విద్యనందించడానికి కలిసి కూర్చొని సమిష్టిగా అభ్యసించే అవకాశం ప్రప్రథమంగా 'నిష్ఠ' కార్యక్రమంద్వారా రూపకల్పన జరిగింది / కల్పించబడింది.

పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం ప్యాకేజి ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను సమగ్ర పరివర్తన సానుకూల మార్పు దిశగా మార్చే చొరవ తీసుకుంటూ ప్రేరణ కల్పిస్తూ అంతిమలక్ష్యమైన విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి సంపూర్ణ సహకారమందించాలి. వెన్నుదన్నుగా నిలవాలి.

## నాయకత్వ ప్యాకేజి రూపచిత్రణ (Design of the Package)

పాఠశాలల్లో ప్రమాణాలను అత్యున్నతంగా స్థిరీకరించే అంతిమలక్ష్యంతో పాఠశాలనాయకులు / ప్రధానోపాధ్యాయుల జ్ఞానం, నైపుణ్యాలు మరియు వైఖరులను పెంచే విధంగా ఈ మాడ్యూళ్ళను / కరదీపికలను ఆచరణాత్మకంగా (practitioner-centric) రూపకల్పన చేశారు. భారతదేశ పాఠశాల విద్యలో ఇటీవలి ఆధునిక విధానాలను / ధోరణులను ఉదాహరిస్తూ ఈ మాడ్యూళ్ళను సమగ్రంగా అభివృద్ధి చేశారు. రూపకల్పన చేశారు. పాఠశాలల నాయకుల సామర్థ్యనిర్మాణంకోసం రూపకల్పన చేసిన ఈ పుస్తకం ప్రధానోపాధ్యాయుల, వ్యవస్థాగత కార్యనిర్వాహకుల వినియోగించడం వల్ల / శిక్షణ పొందడం వల్ల సాధించాల్సిన అభ్యసన లక్ష్యాలు అభ్యసన ఫలితాలు సాధించి పాఠశాలలను విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే కేంద్రాలుగా తీర్చిదిద్దుతారు. ఈ ప్యాకేజీ ప్రతిసెషన్ నిర్వహించే వివరాలతో పాటు ప్రతి మాడ్యూల్‌కు సమయపరిధి కూడ సూచిస్తుంది. ఈ మాడ్యూల్ ఒక ఆదర్శ పరామర్శ సమాచారంగా, సమస్యలు పరిష్కరించే మార్గదర్శిగా కూడ ఉపయోగ పడుతుంది.

## మాడ్యూళ్ళు / కరదీపికలు

ఈ ప్యాకేజీలో ప్రధానోపాధ్యాయులు / వ్యవస్థాగత కార్యనిర్వాహకుల కొరకు ఐదు మాడ్యూళ్ళు ఉన్నాయి.

### కరదీపిక -1

## పాఠశాల నాయకత్వం - భావనలు - అనువర్తనాలు
## (School Leadership Concepts and Applications)

అనే మాడ్యూలు పాఠశాలనాయకత్వ జాతీయ కేంద్రం (National Centre for School Leadership) మరియు జాతీయ విద్యా ప్రణాళిక మరియు పరిపాలనా సంస్థ (National Institute of Educationa and Planning and Administration) సంయుక్తంగా రూపొందించాయి. ఈ మాడ్యూల్ ద్వారా శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత అధికారులు పాఠశాలల్లో విద్యావిషయక పర్యవేక్షణ, మద్ధతు సమర్థవంతంగా నిర్వహించే నైపుణ్యాలు, వైఖరులు అలవర్చుకునే విధంగా పాఠశాలలలో అభ్యసన సంస్కృతిని స్థిరీకరించే వారుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తయారు చేశారు.

ఈ మాడ్యూల్ ఆచరణాత్మక నాయకత్వ భావన (leader in action) పాఠశాల ప్రధానోపాధ్యాయుల బహుముఖీన / బహుళపాత్రలు, బాధ్యతలు పాఠశాలలలో విద్యార్థుల అభ్యసనాభివృద్ధి మరియు అభ్యసన సంస్కృతి నెలకొల్పే అంశాలపై దృష్టికేంద్రీకరించే విద్యా నాయకత్వం గురించి విస్తృతంగా చర్చించింది. పాఠశాలల్లో అభ్యసన సంస్కృతి వేళ్ళూనుకోవడానికి / పాదుకొల్పడానికి ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత విద్యాధికారులు చేయాల్సిన ప్రయత్నాల గురించి ఈ మాడ్యూల్ విస్తృతంగానే చర్చించింది. సంపూర్ణ పరివర్తన చెందిన పాఠశాల దార్శనికత వాస్తవ రూపం దాల్చడానికి ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారుచేసే మార్గదర్శకత్వ విధివిధానాలు ఈ మాడ్యూల్ చివర్లో సూచించారు.

## కరదీపిక - 2

పూర్వ ప్రాథమిక పాఠశాల విద్య (Pre-School Education) మాడ్యూల్‌ను / కరదీపికను రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ మండలి (NCERT) ప్రారంభ అక్షరాస్యత (Early Literacy) ప్రారంభగణితం / సంఖ్యాభావన (Nemaracy) అని రెండు విభాగాలు (sessions) గా అభివృద్ధి చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత కార్య నిర్వాహకులు అధికారులు పూర్వ పాఠశాల దశ పిల్లలందరూ వికాసానుగుణ్యమైన పూర్వ పాఠశాల విద్య బోధన ప్రక్రియలు పొందే విధంగా వారి జీవితాంత అభ్యసనానికికి బలమైన పునాది నిర్మించబడే విధంగా ఈదశలోని విద్యార్థులందరూ ప్రాథమిక పాఠశాలలో 1 వ తరగతిలో చేరి ప్రాథమిక పాఠశాల విద్యలో సజావుగా కొనసాగి తదుపరి దశల విద్యాప్రక్రియలో కొనసాగేవిధంగా సామర్థ్య నిర్మాణానికి అవకాశం కల్పిస్తుంది.

## కరదీపిక - 3

విద్యలో పూర్వ వృత్తివిద్య (Pre-Vocational Education) అనే కరదీపిక (Module) జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (NCERT) అభివృద్ధి చేసింది. ఈ మాడ్యూల్/కరదీపిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, వ్యవస్థాగత విద్యాధికారులను (System Level Functionaries) ఆరు నుండి ఎనిమిది తరగతుల విద్యార్థులకు పూర్వ వృత్తివిద్య కల్పించాల్సిన అవశ్యకత గురించి చైతన్య పరుస్తుంది. భారతప్రభుత్వం ఇటీవలి ప్రయత్నమైన నైపుణ్యాభివృద్ధి (Skill Development) కార్యక్రమం మూధ్యమిక మరియ మాధ్యమికోన్నత స్థాయిలలోనే వృత్తి విద్యల శిక్షణను పరిమితం చేయకుండా ఆరు నుండి ఎనిమిది తరగతులు (Elementary) స్థాయిలో కూడ ప్రవేశపెట్టాలనే ఆసక్తిని వ్యక్తపరచింది. ఈ మాడ్యూల్ ద్వారా ప్రధానోపాధ్యాయులను తమ విద్యార్థులకు వృత్తి విద్యల శిక్షణావకాశాలు కల్పించి 21వ శతాబ్దపు అవసరాలకు తగిన మానవ వనరులుగా తీర్చిదిద్దే సవాలును స్వీకరించి పటిష్టంగా అమలు చేసే వారుగా తీర్చిదిద్దుతుంది. వృత్తివిద్యలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థులకు ఉద్యోగావకాశాలను గురించి అవగాహన కల్పించినప్పటికీ ఎలిమెంటరీ స్థాయిలో మాత్రం పనిప్రపంచంలో (World of Work) లో ఎన్ని రకాల వృత్తి విద్యల శిక్షణల విభాగాలున్నాయో వాటిపట్ల విస్తృత అవగాహన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు కల్పించాలి. విద్యార్థులలో పని విలువ (Value of Work), శ్రమపట్ల గౌరవం (Dignity of Labour) పెంపొందించుకునే విధంగా/ అలవరచుకునే విధంగా ప్రధానోపాధ్యాయులు/పాఠశాలల నాయకులు విద్యార్థులలో విశ్వాసాన్ని నింపాలి. ప్రేరణ కల్పించాలి. పూర్వవృత్తి విద్య అంశాలు, వాటి ప్రాధాన్యత గురించి ప్రధానోపాధ్యాయులు మరియు వ్యవస్థాగత అధికారులకు పునశ్చరణ కార్యక్రమాలు/అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరచాల్సి ఉంటుంది. పూర్వవృత్తి విద్య కరదీపిక ఈ లక్ష్యాన్ని సాధించే ఉద్దేశ్యంతో తయారు చేశారు.

## కరదీపిక - 4

బోధనాభ్యసన ప్రక్రియలో లింగ దృక్కోణం (Gender Dimension in Teaching Learning) ఈ మాడ్యూల్ / కరదీపికను అభివృద్ధి చేసిన జాతీయ విద్య పరిశోధన శిక్షణ మండలి (NCERT) లింగ

దృక్కోణపు సున్నితత్వ అంశాలను తరగతి గదిలో బోధన ప్రక్రియలో (Teaching Process) అనుసంధానం చేయాల్సిన అవశ్యకతను వివరిస్తుంది. లింగ సమానత్వం (Gender Equality) గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ విద్యారంగ భాగస్వాములు, వ్యవస్థాగత విద్యాధికారుల వైఖరులు, నమ్మకాలు మార్చుకొని / పరివర్తన చెంది విద్యను అందరికీ అందుబాటులోకి తెస్తూ విద్యను ప్రజాస్వామ్యీకరణం (Democrotisation of Education) చేయాల్సిన అవశ్యకతను గురించి ఈ మాడ్యూల్ పాఠశాల నాయకులను చైతన్య పరుస్తుంది. ఇంకా ఈ మాడ్యూల్ విద్యార్థుల నమోదు, కొనసాగింపు సమానమైన నాణ్యమైన గుణాత్మక అభ్యసన అవకాశాలు కుల, మత, లింగ, వర్ణ, వర్గ విచక్షణ లేకుండా ప్రధానోపాధ్యాయులు వ్యవస్థాగత విద్యాధికారులు తప్పని సరిగా దృష్టిపెట్టాల్సిన అంశాల గురించి ఈ మాడ్యూల్ వివరిస్తుంది.

## కరదీపిక – 5

పాఠశాల విద్యలో పథకాలు / కార్యక్రమాలు – అనే సమగ్ర కరదీపికను (Module) కు జాతీయ విద్య, పరిశోధన, శిక్షణ మండలి (NCERT) భారత ప్రభుత్వ పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం (Department of School education and Literecy) పనితీరు సూచికలు (Performance Grading Index-PGI) UDISE+ 'సమగ్ర శిక్షా' మొదలైన విద్యాపథకాలు/కార్యక్రమాల గురించి సమగ్రంగా వివరిస్తుంది. సమగ్ర శిక్షా పథకం ప్రాథమిక లక్ష్యమైన నాణ్యమైన విద్యను అందరికీ సమానంగా అందించడమనే లక్ష్యాలను గురించి ప్రధానోపాధ్యాయులకు, వ్యవస్థాగత విద్యాధికారులకు ఈ మాడ్యూల్ ఒక ప్రధాన పత్రం (Document)గా ఉపయోగపడుతుంది. ఈ మాడ్యూల్ ద్వారా ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత విద్యాధికారులు పాఠశాలల్లో అమలు చేయాల్సిన బడితోట (Kitchen Garden), గ్రంథాలయ పుస్తకాలు వినియోగిస్తూ విద్యార్థులలో పఠన అలవాట్లు పెంచడం, విద్యార్థులు అనుభవాత్మక అభ్యసన అవకాశాలు (Experiential Learning Opporunitities) విద్యార్థులు పెంచుకునే ఆటలు/క్రీడలు, ఆత్మరక్షణ విద్య (Self Defence Training), పాఠశాల భద్రత (School Safety) యువజన క్లబ్ (Youth Club), పర్యావరణ క్లబ్ (Environmental Club)ల గురించి సమగ్రమైన విస్తృతమైన అవగాహన పొందుతారు. విద్యావ్యవస్థలో విద్యానాణ్యతకోసం ఈ మాడ్యూల్‌లో వివరించిన పై అంశాలన్నింటిపై ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత విద్యాధికారులు ఆచరణాత్మమైన సమగ్ర అవగాహన పొందాల్సిన అవసరం ఆవశ్యకత ఉంది.

## ఉపాధ్యాయుల సామర్థనిర్మాణం కోసం తయారు చేసిన మాడ్యూళ్ళతో ఈ లీడర్‌షిప్ ప్యాకేజీ మాడ్యూల్ అనుసంధానం

**(Intigration of Package with Modules on Capacity Building of Teachers)**

ఉపాధ్యాయుల సామర్థ్యనిర్మాణం కోసం (Capacity of Building of Teachers) 'నిష్ఠ' అభివృద్ధి చేసిన మాడ్యూల్స్‌లో ఈ లీడర్ షిప్ ప్యాకేజి కూడ ఒకభాగం. పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, వ్యవస్థాగత విద్యాధికారులలో "పాఠశాలల పర్యవేక్షణ" భావనను ఔచిత్య వంతంగా "లీడర్ షిప్ ప్యాకేజి" భావనను మాడ్యూల్‌తో అనుసంధానం చేశారు. ఈ మాడ్యూళ్లన్నీ "నిష్ఠ" వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చారు. ఈ

కింది ఆ మాడ్యూళ్ళు :-

1. విద్యాప్రణాళిక–అభ్యాసి/శిశు కేంద్రీకృత బోధన–అభ్యసన ఫలితాలు–సహితవిద్య (Curiculum, Learner Centered Pedogoy, Learning Outcomes and Inclusinv Education).
2. వ్యక్తిగత, సామాజిక లక్షణాల అభివృద్ధి–సురక్షిత పాఠశాల–ఆరోగ్యవంతమైన పాఠశాల వాతావరణం అభివృద్ధి. (Devoloping Personal, Social Qualities and Creating safe and Healthy School Environment).
3. కళ–అనుసంధానిత/ఆధారిత అభ్యసనం (Art Integrating Learning).
4. పాఠశాల ఆధారిత మదింపు (School Based Assessment).
5. సమాచార సాంకేతిక నైపుణ్యం (Information and Communication Technology).
6. పాఠశాల భద్రత (School Safety).
7. మార్గదర్శకత్వం / మంత్రణం (Guidance and Counselling).
8. పరిసరాల విజ్ఞాన బోధన (Pedagogy of Environmental Studies).
9. భాషాబోధన/భాషల బోధన (Pedogogy of Languages).
10. గణితశాస్త్ర/గణిత బోధన (Pedogogy of Mathematics).
11. విజ్ఞాన శాస్త్ర బోధన (Pedogogy of Science).
12. సాంఘిక శాస్త్రాల బోధన (Pedogogy of Social Sciences).

## ప్యాకేజి / ఉపాధ్యాయులకు అందించే విధానం (Transactions of the Package)

నాయకత్వ అభివృద్ధి ప్యాకేజిలోగల ఐదు కరదీపికలలో సమానంగా ఉన్న అభ్యసన లక్ష్యాలు – అభ్యసన ఫలితాల గురించి ఈ ప్యాకేజి సమగ్రంగా వివరిస్తుంది. అయితే, ప్రతి కరదీపికలోను ఆ సబ్జెక్టుకు సంబంధించిన అభ్యసన లక్ష్యాలు ఉన్నాయి. ఈ లీడర్‌షిప్ ప్యాకేజి డిజైన్‌కు రెండు రోజుల కార్యశాలను రూపచిత్రణ (Design) చేశారు. ఈ లీడర్‌షిప్ ప్యాకేజి శిక్షణ ప్రధానోపాధ్యాయులందరినీ పాఠశాలలను సమగ్ర పరివర్తన కేంద్రాలుగా/నాణ్యమైన విద్యా కేంద్రాలుగా మార్చే వ్యక్తులుగా తయారు చేయడం కోసమే. ఈ ప్యాకేజి ప్రసారం/శిక్షణ ఇచ్చే సౌకర్యకర్తలు (Facilitators for Transaction of this Package) ఉపాధ్యాయుల సమీకృత ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం (Integrated Teachers Training Programme) పాఠశాల నాయకుల /ఉపాధ్యాయుల/ప్రధానోపాధ్యాయుల సమగ్ర వికాస కార్యక్రమం (National Initiative for School Leaders and Teachers Holistic Devolopment Programme) సామర్థ నిర్మాణం కార్యశాలల (Capacity Building Workshops) రెండు దశలలో నిర్వహిస్తారు. మొదటి దశలో జాతీయ స్థాయి విషయ నిపుణులు (National Resource Group Members) రాష్ట్ర విషయ నిపుణుల బృందాలకు (State Resource Groups) సామర్థ్య నిర్మాణం (Capacity Building) చేస్తారు. రాష్ట్ర స్థాయి విషయ నిపుణులను రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు

ఏర్పాటు చేస్తాయి/నియమిస్తాయి. రాష్ట్ర విషయ నిపుణుల బృందాలలో ముఖ్య విషయ నిపుణులు (Key Resource Persons) మరియు ప్రధానోపాధ్యాయుల నాయకత్వ శిక్షణ పొందిన విషయ నిపుణులు (SLDP) ఉంటారు.

రెండోదశలో రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయి విషయ నిపుణుల ద్వారా సామర్థ్య నిర్మాణం పొందిన రాష్ట్ర స్థాయి విషయ నిపుణులు ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యవస్థాగత అధికారులు, కార్యనిర్వాహకులకు సామర్థ్య నిర్మాణం చేస్తారు. రాష్ట్ర స్థాయి విషయ నిపుణుల బృందాలలో ముఖ్య విషయ నిపుణులు (KRPS) ఉపాధ్యాయులందరికీ వారి వారి సబ్జెక్టుల బోధనా విధానాలలో సామర్థ్య నిర్మాణం చేస్తారు. SRLPలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వ్యవస్థాగత విద్యాధికారులు/ కార్యకర్తలకు సామర్థ్య నిర్మాణం కల్పిస్తారు. కాబట్టి, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణం సౌకర్య కర్తలుగా జాతీయ విషయ నిపుణుల బృందం సభ్యులు మరియు పాఠశాల నాయకుల సామర్థ్య నిర్మాణం విషయ నిపుణులు ఉంటారు. (State Resource Persons Of Leadership Programme-SRLPS).

## సౌకర్యకర్తకు (Facilitator) సూచనలు (Notes for the Facilitator)

పాఠశాలలో నాణ్యమైన, గుణాత్మకమైన విద్యనందించడానికి సౌకర్య కర్తలు / పాఠశాల నాయకులు ఈ ప్యాకేజి ఉద్దేశ్యాన్ని, విషయాన్ని సంపూర్ణంగా సమగ్రంగా చదివి అవగాహన చేసుకోవాలి. శిక్షణను ప్రారంభించడానికి ముందే సౌకర్యకర్తలు (Facilitators) ప్రతి మాడ్యూలు / కరదీపికను క్షుణ్ణంగా చదవాలి. మాడ్యూళ్ళ / కరదీపికలలో కీలక అంశాలను రాసుకొని సౌకర్యకర్తలు సెషన్ రూపచిత్రణ (Session Design) చేసుకొని శిక్షణ నిర్వహించాలి. మాడ్యూళ్ళు / కరదీపికలలో వివరణాత్మకంగా పేర్కొన్న అంశాలు ప్రారంభ సమాచారంగా సెషన్ వివరాలలో ప్రారంభ వాక్యాలుగా ఉన్నాయి. ఈ కరదీపికలలో ఉన్న సరైన కృత్యాలను శిక్షణకు ఎంపిక చేసుకొని శిక్షణ సందర్భంగా ప్రసారం చేసే స్వేచ్ఛ సౌకర్యకర్తకు ఉంది. సెషన్ వివరాలు కూడ మాడూళ్ళు / కరదీపికల నుండే తీసుకుంటారు అనే విషయం ఇక్కడ గమనార్హం.

శిక్షణకు హాజరవుతున్న, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు వ్యవస్థాగత విద్యాధికారులందరికీ 'నిష్ఠ' మాడ్యూళ్ళను / కరదీపికల వెబ్‌లింకులు తెలియజేయాలి / అందజేయాలి. దీనివల్ల ప్రధానోపాధ్యాయులు / ఉపాధ్యాయులకు ఈ కరదీపికలను వెబ్‌సైట్ నుండి దిగుమతి చేసుకొని (Download) వారి వారి సమయానుకూలంగా, స్వీయవేగంతో (Self Pace) చదివి అవగాహన చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈ కరదీపికలను ప్రధానోపాధ్యాయులు / ఉపాధ్యాయులు మరింత విస్తృత అవగాహన కొరకు / సమాచారం కొరకు చదివి పాఠశాలల్లో అమలు చేయడానికి పూనుకోవాలి.

## పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత కార్యనిర్వాహకులు (Head Teachers and Systems Level Functionries)

హెడ్‌టీచర్ అంటే ఎలిమెంటరీ స్థాయి (1 నుండి 8 తరగతుల వరకు ఉన్న పాఠశాల) (ప్రాథమిక, ప్రాథమికోన్నత, కాంపోజిట్) పాఠశాలల రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు అని అర్థం. వ్యవస్థాగత / సంస్థాగత

కార్యనిర్వాహకులు / విద్యాధికులు అంటే క్లస్టర్, బ్లాక్ మరియు జిల్లా స్థాయిలలో ఎలిమెంటరీ స్థాయి విద్యా విషయక అంశాల పర్యవేక్షకులు అని ఇక్కడ గుర్తించాలి. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్లస్టర్ స్థాయిలో క్లస్టర్ రిసోర్స్‌పర్సన్లు, ఎలిమెంటరీ పాఠశాల / ప్రాథమికోన్నత స్థాయిలలో ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాధికారులు వ్యవస్థాగత సంస్థాగత విద్యాధికారులుగా (System Level Functionaries) గా విధులు నిర్వహిస్తున్నారు.

### ప్రధానమైన వెబ్‌లింకులు

Ministry of Human Resource and Development, GoI: https://mhrd. gov.in

NISHTHA: https://itpd.ncert.gov.in//

National Council for Educational Research and Training (NCERT): http://www.ncert.nic.in/

National Institute of Educational Planning and Administration (NIEPA): http://niepa.ac.in New/

National Centre for School Leadership (NCSL) at NIEPA: http://ncsl. niepa.ac.in/

Online Programme on School Leadership and Management (NCSL): http://pslm.niepa.ac.in/

## పాఠశాలల నాయకత్వం నాణ్యమైన / గుణాత్మకమైన విద్యకోసం

పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సంస్థాగత కార్యనిర్వాహకుల / విద్యాధికారుల కొరకు అభ్యసన లక్ష్యాలు మరియు అభ్యసన ఫలితాలు (Learning Objectives and Learning outcomes for school Heeds and system level functioneries on school leadership of quality improvement).

ఈ మొత్తం ప్యాకేజికి సంబంధించిన అభ్యసన లక్ష్యాలు (Learning objectives) అభ్యసన ఫలితాలు (Learning outcomes) ఇవీ ...

**అభ్యసన లక్ష్యాలు (పాఠశాల నాయకులు / అధిపతులు)**

**ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాలల అధిపతులు**

1. పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మకమైన విద్య, విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగు పర్చడానికి పాఠశాల విద్యానాయకత్వంపై ఒక సమగ్ర దృక్పథాన్ని ప్రధానోపాధ్యాయులు పెంపొందించుకొని అవగాహన చేసుకొని అమలు చేస్తారు.
2. విద్యార్థుల అభ్యసనం కోసం పాఠశాలల్లో సహకార అభ్యసన సంస్కృతిని నిర్మిస్తూ అమలుచేసే వ్యూహాల జ్ఞానం, నైపుణ్యం, వైఖరి పెంచుకుంటూ పాఠశాలలలో అభ్యసన వికాసానికి కృషి చేస్తాడు / రు.
3. పూర్వ పాఠశాల విద్య అవసరం, అవశ్యకత / ప్రాధాన్యత గురించి ఒక సమగ్ర దృక్పథాన్ని అవగాహన చేసుకుంటూ అభివృద్ధి చేసుకుంటారు.

4. పూర్వ పాఠశాల విద్యకు సంబంధించిన బోధనా విధానాలు (పెడగాజికల్) మదింపు అవసరాలకు సంబంధం (అసెస్‌మెంట్ నీడ్స్) జ్ఞానం, నైపుణ్యం, వైఖరి అభివృద్ధి చేసుకుని అమలు చేస్తారు.

5. ప్రధానోపాధ్యాయులు / సంస్థాగత విద్యాధికారులు తమలోను ఉపాధ్యాయులలోను విద్యార్థులలోను నెలకొన్న / పాతుకుపోయిన లింగ వివక్షత (Gender biased) వైఖరులు, ప్రవర్తనలను గుర్తిస్తారు.

6. బోధనాభ్యసన ప్రక్రియలలో లింగ సునిశితత్వ (Gender Sensitive) భావనలను వినియోగించే బోధనా విధానాలపై (Pedogogical precessess) సమగ్ర అవగహాన పొందుతారు.

7. సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న పూర్వ వృత్తి విద్య కార్యక్రమాలు (Pre-vocational Educations) మరియు పని అనుభవం గురించి సమగ్ర దృక్పథం పొందుతారు.

8. పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం ఇటీవల ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న వివిధ గుణాత్మక విద్యా కార్యక్రమాలను గురించి అవగాహన పొందుతారు. (Performance Grading Index-PGI) పనితీరు సూచికలు మరియు UDISE+ మొదలగు పథకాల గురించి సమగ్ర అవగాహన పొందుతారు.

9. పాఠశాలల్లో నాణ్యమైన విద్యాసాధనకు, అమలుకు సంబంధించిన సమగ్ర శిక్ష కల్పించే సౌకర్యాలను గురించి సమగ్ర అవగాహన పొందుతారు.

10. ఉపాధ్యాయులు తాము బోధించే వివిధ సబ్జెక్టులలో సరైన ఇ.కంటెంట్ (e.content) తయారు చేయడానికి బోధన-అభ్యసనం-మదింపులలో వినియోగించడానికి ఇందుకు సంబంధించిన హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ సాధనాల (Hardware Software Tools) వినియోగం గురించి సమగ్ర అవగాహన పొందుతారు.

**అభ్యసన లక్ష్యాలు వ్యవస్థాగత / సంస్థాగత విద్యాధికారులు)**
**(Learning objectives systems functioneries)**

**వ్యవస్థాగత / సంస్థాగత విద్యాధికారులు (CRP/DLMT/DY DEO/MEO/D.Eo/APC)**

1. స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్లకు, మండలాలలో, డివిజన్లలో జిల్లాలలోని పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి సమగ్ర దార్శనికతను అభివృద్ధి చేసుకుంటారు.

2. సమగ్ర శిక్ష ద్వారా అమలు చేస్తున్న పూర్వ పాఠశాల విద్య (Pre-School Education) పూర్వ వృత్తివిద్య (Pre-Vocational Education) లింగ సునిశితత్వం (Gender Sensitisation) పాఠశాల భద్రత (School Safety) మొదలైన అంశాలపై విద్యాపరమైన మద్దతు అందిస్తూ పర్యవేక్షణ చేస్తూ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి దోహదం చేసే నైపుణ్యాలపై సమగ్ర దృక్పథం పొందుతారు.

పాఠశాల అధిపతులు/నాయకులు, వ్యవస్థాగత విద్యాధికారుల కోసం అభ్యసన ఫలితాలు (Learning Outcomes for School Heads and System Level Functionaries).

ఈ కింది గ్రిడ్ ద్వారా పాఠశాలల నాయకులు / ప్రధానోపాధ్యాయులు మరియు వ్యవస్థాగత / సంస్థాగత అధికారులు సాధించాల్సిన సాధారణ అభ్యసన ఫలితాల గురించిన జ్ఞానం, నైపుణ్యాలు అవగాహన చేసుకుంటారు. పాఠశాల నాయకత్వ ప్యాకేజీద్వారా శిక్షణ పొందిన పాఠశాల అధిపతులు / ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత / సంస్థాగత అధికారులు ఈ కింద పేర్కొన్న జ్ఞాన భాగాలపై (నాలెడ్జ్ కాంపొనెంట్స్) సరియైన వైఖరులు మరియు నైపణ్యాలు పెంపొందించుకొని క్లస్టర్లు, బ్లాకులు, జిల్లాలలో పాఠశాలలను సమగ్ర పరివర్తన (Transformation) దిశగా నడిపిస్తారు.

**వయోజన అభ్యాసకుల సందర్భంలో ...**

- జ్ఞానం అనగా ఏమిటి? సిద్ధాంతాన్ని ఆచరణను అర్థం చేసుకోవడం.
- నైపుణ్యాలు అనగా ... సిద్ధాంతం, అభ్యాసాలు, వినియోగం ఉపయోగించడం.
- వైఖరులు అనగా ... వ్యక్తుల నమ్మకాలు ఆలోచనా వ్యవస్థల నుండి పుట్టిన దృక్పథం.

| జ్ఞానం (Knowledge) | నైపుణ్యాలు (Skills) | వైఖరులు (Attitudes) |
|---|---|---|
| పాఠశాలల నాయకత్వం<br>బోధన-విషయ పరిజ్ఞానం<br>విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి పాఠశాల నాయకత్వం | దార్శనిక దృష్టి నిర్మాణ సామర్థ్యం<br>సహకారం (Collaboration)<br>భావ ప్రసార నైపుణ్యం | చొరవ తీసుకోవడం<br>సానుకూల దృక్పథం<br>క్రియాశీలకంగా వ్యవహరించడం (Pro-Active) |
| పాఠశాల ఆధారిత మదింపు | విదాయ విషయక మద్ధతు మరియు పర్యవేక్షణ | ప్రతి విద్యార్థి అభ్యసించగలడు ప్రతి ఉపాధ్యాయుడు తన జ్ఞానాన్ని, నైపుణ్యాలను, వైఖరులను పెంపొందించుకోగలడు అభివృద్ధి చేసుకోగలడని నమ్మడం. |
| పూర్వ పాఠశాల విద్య (Pre-School Education)<br>పూర్వ వృత్తి విద్య(Pre-Vocational Education) | బోధనాభ్యసన ప్రక్రియల పరివర్తనకు ప్రణాళికలు రచిస్తూ / రూపకల్పన చేస్తూ సమీక్షించడం | అందరి పట్ల సమభావన (Fair Treatment) కలిగి ఉంటూ లింగ వివక్షత (Gender Disparity) లేకుండా లింగ సునశితత్వం (Gender Sensitiviy) కలిగి ఉండడం. |

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వ్యవస్థాగత అధికారుల సామర్థ్య నిర్మాణం కొరకు సెషన్ రూపచిత్రణ

**(Session Design for Capacity Building of School Heads and System level functionaries)**

| ఐదవ రోజు : Day - 5 | | |
|---|---|---|
| ఇతి వృత్తాలు<br>Themes | సమయ విభాగం<br>Time slot | కాల వ్యవధి<br>Duration |
| మాడ్యూల్ / కరదీపిక : 1<br>పాఠశాల నాయకత్వం | భావనలు | అనువర్తనాలు |
| నాయతక్వం – భావన | 10 AM - 11 AM | 15 నిమిషాలు |
| ఉద్దీపన / ప్రేరణ | 10 AM - 11 AM | 1–15 నిమిషాలు |
| విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి విద్యానాయకత్వం<br>(Academic Leadership for Student Learning) | 11-15 to 13-00 | 1–15 నిమిషాలు |
| Lunch Break | 13-00 : 14-00 | |
| పాఠశాలల్లో అభ్యసన వాతావరణాన్ని సృష్టించడం<br>(Creating a Learning Culture in Schools) | 14-00-15-15 | 1–15 నిమిషాలు |
| కరదీపిక–2 పూర్వ పాఠశాల విద్య | 15-30 - 17.30 | 120 నిమిషాలు |

| ఆరవ రోజు : Day - 6 | | |
|---|---|---|
| ఇతి వృత్తాలు<br>Themes | సమయ విభాగం<br>Time slot | కాల వ్యవధి<br>Duration |
| కరదీపిక : 3 – పాఠశాలల్లో పూర్వవృత్తి విద్య<br>Pre-Vocational Education in Schools | 9.30 - 11.00 AM | 90 నిమిషాలు |
| ప్రేరణ ఉద్దీపన / Energizer | 11-00 - 11-15 hrs | 15 నిమిషాలు |
| కరదీపిక / మాడ్యూల్–4<br>బోధనాభ్యసన ప్రక్రియలో లింగ దృక్కోణాలు – ఔచిత్యం | | |
| బోధనాభ్యసన ప్రక్రియ లింగం – ఔచిత్యం /<br>Gender in Teaching learning process | 11-00 - 11-15 hrs | 90 నిమిషాలు |
| Lunch Break | 13-15 : 14-00 | |

| కరదీపిక : 5 – పాఠశాల విద్యలో కార్యక్రమాలు పథకాలు<br>Initiatives in Schools | | |
|---|---|---|
| పాఠశాల విద్యలో కార్యక్రమాలు / పథకాలు | 14-00 - 15.00 | 60 నిమిషాలు |
| ప్రేరణ ఉద్దీపన / Energizer | 15-00 - 15.15 | 15 నిమిషాలు |
| **CONSOLIDATION**<br>కార్యక్రమంపై పునరాగాహన సమీక్ష<br>పాఠశాల ఆధారిత మదింపు కొరకు నాయకత్వం – పాఠశాలల్లో అభ్యసన నాణ్యత పెంచడం | | |
| పాఠశాల విద్యా నాణ్యత పాఠశాల ఆధారిత మదింపు కొరకు నాయకత్వం | 15-15 - 16.45 | 90 నిమిషాలు |
| కార్యశాల ముగింపు / Closing of the workshop | 16-45 - 17.15 | 30 నిమిషాలు |

# సెషను వివరాలు
(Session Details)

## లీడర్‌షిప్ ప్యాకేజి

### ఐదవ రోజు :

5వ రోజు పాఠశాల నాయకులు / ఎలిమెంటరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల నాయకత్వ ఆచరణాత్మక నాయకులుగా (Leader in action) బహుళపాత్రలు, బహుళ బాధ్యతలు నిర్వహించే సామర్థ్యాలు, గుణాలు పొందడమెలాగో అవగాహన చేసుకుంటారు. పాఠశాల అధిపతి / నాయకుడు నిర్వహించే బహుళ పాత్రలు మరియు బాధ్యతలు జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం–నాయకత్వ అభివృద్ధి (2015) (NIEPA) నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులతో సంబంధం కలగి ఉండాలి.

పాఠశాలల్లో నాణ్యమైన విద్యను పెంపొందించడంలో విద్యా విషయక నాయ కుడుగా ప్రధానోపాధ్యాయులది ప్రధానపాత్ర అని గుర్తించారు. ఈ విద్యా నాయకత్వ చట్రం పరిధిలో పాఠశాలల అధిపతులు, నాయకులను విద్యా విషయక మద్దతు ఇస్తూ బోధనాభ్యసన ప్రక్రియలను పర్యవేక్షించేవారుగా, పాఠశాల ఆధారిత మదింపును బలోపేతం చేసే వారుగా సామర్థ్య నిర్మాణం ఈ లీడరు షిప్ ప్యాకేజి ద్వారా జరుగుతోంది. అంతిమంగా ఈ సెషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు / అధిపతులు పాఠశాలలో అభ్యసన సంస్కృతిని స్థిరీకరిస్తూ ఉపాధ్యాయులందరూ సమిష్టి నాయకత్వంలో విద్యార్థులను ఆచరణ శీలురుగా సృజనశీల అభ్యాసకులుగా మార్చాలి.

తరువాత సెషన్లు సమగ్రశిక్షా పథకం కీలక విభాగమైన పూర్వ పాఠశాల విద్యను గురించి అవగాహన కల్పిస్తుంది.

### మాడ్యూలు / కరదీపిక 1 : పాఠశాల నాయకత్వం

### భావనలు – అనువర్తనాలు – ఆచరణలు

**పాఠశాల నాయకత్వం : భావన**

| | సెషన్ 1 | |
|---|---|---|
| | **కృత్యాలు** | **కాలం** |
| 1 | ఆచరణ శీలురుగా నాయకులు నా పాఠశాల – నా చొరవ<br>(Leaders in Action : My schools initiative) | 45 |
| 2 | పాఠశాల నాయకుడు : బహుళ పాత్రలు మరియు బహుళ బాధ్యతలు<br>(School leader : Multiple roles and responsibilities) | 15 |

### కృత్యం 1 : ఆచరణ శీలురుగా నాయకులు

### నా పాఠశాల – నా చొరవ

**పద్ధతి / విధానం (Method) :** పెద్ద సమూహంలో (group dicsussion) చర్చ – వ్యక్తిగత ప్రతిస్పందన (individuals reflection) మొత్తం సమూహం చర్చ.

**సూచిత సోపానాలు (Suggested Steps)**

అధికార రీత్యా నాయకులు కాకపోయినా కొందరు ఉపాధ్యాయులు తమ నాయకత్వ చొరవతో పాఠశాలలను రూపాంతరం (Transformations) చెందించిన విధానాలు గురించి పరిచయం చేయాలి.

(ఈ ఉదాహరణలు మీ రాష్ట్రంలోనివి కావచ్చు. మీ ఇరుగుపొరుగు పాఠశాలలవి కావచ్చు. ఇది శిక్షణలో పాల్గొన్న వారి అనుభవాలకు సంబంధించినవైతే బాగుంటుంది).

పాఠశాల నాయకత్వం-భావనలు అనువర్తనాలు ఆచరణలు అనే కరదీపిక పాఠశాలల్లో పాఠశాల నాయకుల సామర్థ్య నిర్మాణానికి ఉపయోగపడుతుంది. ఒకటవ మాడ్యూల్ నిర్వహించే విధానం ఇది.

| | సెషన్ / విభాగం | సెషన్ / విభాగం పేరు | సమయం (నిమిషాలలో) |
|---|---|---|---|
| 1 | పాఠశాల నాయకత్వం (School leadership) | పాఠశాల నాయకత్వం - భావన | 60 |
| 2 | భావనలు మరియు అనువర్తనాలు (Concepts and Applications) | విద్యార్థుల అభ్యసనాభివృద్ధి- పాఠశాల నాయత్వం (Academic Leadership for Improving Learning) | 115 |
| 3 | - | పాశాలల్లో అభ్యసన సంస్కృతిని నెలకొల్పడం/సృష్టించడం (Creating a Learning Culture) | 120 |
| 4 | పూర్వ పాఠశాల విద్య (Pre-School Education) | - | 120 |
| 5 | ఆనాటి సమీక్ష (Re brief of the day) | - | 30 |

- ప్రతి శిక్షణార్థి పై టెంప్లేట్‌లోని అంశాలపై తమ ప్రతి స్పందనలను వ్యక్తిగతంగా పూరించాలి.
- సౌకర్యకర్త (ఫెసిలిటేటర్)కు A4 సైజు పేపరు ఇచ్చి శిక్షణార్థులందరూ తమ పేరు, పాఠశాల పేరు, వారి చిరునామా (Address) రాసే విధంగా చూడాలి.
- సౌకర్యకర్తలు, శిక్షణార్థలు టెంప్లేట్ త్వరితగతిన రాసే విధంగా చూసి హాజరయిన శిక్షణార్థులందరూ గల పెద్ద సమూహంతో పంచుకోవడం చెప్పాలి.
- పాల్గొన్న వారందరితోను వారు రాసిన కాగితాలను సేకరించాలి. శిక్షణ పూర్తయిన తర్వాత వీటన్నిటినీ క్రోడీకరించి ఒక సమగ్ర నివేదిక తయారు చేయాలి.

**ప్రధానోపాధ్యాయులకు ప్రతిస్పందనాత్మక ప్రశ్నలు**

**(Reflective questions for Head Teachers)**

1. ప్రభావవంతమైన / సమర్థవంతమైన నాయకుని లక్షణాలేమిటి? (Characteristics of an Effective Leader).
2. "ఆచరణ శీలనాయకులు"గా మీరెలా బలోపేతమవుతారు / అభివృద్ధి చెందుతారు? (Leader in Action).
3. పరిపాలకుడు, యజమాని పాత్రల కంటే పాఠశాల నాయకుడు విద్యావిషయక నాయకులుగా వ్యవహరించాలనే అనే అంశాన్ని మీరెలా చెప్పగలరు?

- మాడ్యూల్ / కరదీపిక 1 లోని 'పాఠశాల నాయకత్వం'లో తెలిసిన ఛెవాంగ్ ఉరిగోల్, ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, హిమాచల్ ప్రదేశ్, కుమారి రాగిణి సర్వే, ప్రధానోపాధ్యాయులు, జిల్లా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రత్నగిరి, మహారాష్ట్ర వీరి కృషిని శిక్షణార్థులకు తెలియజేయండి.

  (ఈ ఇద్దరు ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం, పిల్లలకు అత్యుత్తమ అభ్యసన అవకాశాలు కల్పించడం, విద్యార్థుల సమగ్రమూర్తి మత్వ వికాసం పెంపొందే విధంగా, అన్ని రంగాలలో రాణించే విధంగా అభ్యసన ప్రక్రియలు కల్పించి పాఠశాలలు, సమగ్రంగా రూపాంతరం (Transformation) చెందే విధంగా తీర్చిదిద్దారు).

- శిక్షణార్థులకు ఈ కింది టెంప్లేట్ ఇచ్చి పాల్గొన్న ప్రతి ఒక్కరూ నాలుగు వాక్యాలు రాయాలని చెప్పండి.

| | |
|---|---|
| మీ పాఠశాలలో మీరు ఎదుర్కొంటున్న ముఖ్య సవాళ్ళు (Key challanges in your school) | మార్పు / పరివర్తన రూపాంతరం కొరకు మీరు తీసుకున్న చొరవలు (Things that worked for your school and learning from it) |
| సవాళ్ళను ఎదుర్కోవడానికి మీరు తీసుకున్న చర్యలు – వాటి నుండి మీకు కలిగిన అనుభవాలు (Your initativies for change) | మీ పాఠశాలకు సరిపోని చర్యలు – వాటి నుండి నేర్చుకున్న అంశాలు (Things that did not work for your school and learning from it) |

**4. నాయకత్వమంటే అధికారం చెలాయించడం కాదు. పాఠశాల సమగ్ర వికాసం కోసం కొరకు కృషి చేయడమని ఎలా చెప్పగలరు?**

**వ్యవస్థాగత విద్యార్థులకు ప్రతిస్పందనాత్మక ప్రశ్నలు**

**(Reflection questions for system level functionaries)**

(క్లస్టర్ రిసోర్స్ కేంద్రం / క్లస్టర్ రిసోర్స్ పర్సన్ / కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ / మండల విద్యాధికారి (Dy DEO) మరియు జిల్లా విద్యాశాఖాధికారి (D.E.O.) సంయుక్త సంచాలకులు, పాఠశాల విద్య (R.J.D.)

క్లస్టర్ రిసోర్స్‌పర్సన్, యంఈవో, డిప్యూటీ డీఈవో డిఈవోగా మీకెలాంటి 'నాయకత్వ లక్షణాలు' ఉండాలని కోరుకుంటున్నారు? ఆలోచిస్తున్నారు? భావిస్తున్నారు?

**శిక్షణ సందర్భంగా శిక్షకుడు / ఫెసిలిటేటర్ ఈ కింది అంశాలపై దృష్టిపెట్టాలి**

సౌకర్యకర్త/శిక్షణకుడు చర్చ సందర్భంగా వ్యక్తీకరించబడిన ప్రధాన అంశాలను క్లుప్తంగా చెబుతారు. తరువాత దశలో శిక్షకుడు/సౌకర్యకర్త (Faclitator) శిక్షణార్థులు రాసిన టెంప్లేట్లను ఒక్కొక్క దానిని పరిశీలించి వాటిలో కొన్ని ఉత్తమ విధానాలు (Best Practicies) పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణార్థులందరికీ ప్రదర్శిస్తారు. ఉత్తమ చొరవలు/కార్యక్రమాలు విధానాల ద్వారా పాఠశాలల పనితీరును గుణాత్మకంగా ఆదర్శంగా మార్చిన ప్రధానోపాధ్యాయులను అభినందించడంతో పాటు చెప్పుకోదగ్గ కృషి చేయని ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలల పరివర్తన చేసే విధంగా అమలు చేసే విధంగా ప్రోత్సహించాలి.

**కీలక సందేశాలు (Key Messages)**

- నాయకత్వమంటే ఆదర్శ ఆచరణ. హోదాకాదు.
- నాయకత్వమంటే సవాళ్ళ (Challenges)ను అవకాశాలుగా మలచుకొని / మార్చుకొని నూతన మార్పుకు నాంది పలకడం సుస్థిరం చేయడం.
- నాయకత్వమంటే ... సువిశాల దార్శనికతతో అత్యుత్తమ ఆలోచనతో రూపచిత్రణ / రూపకల్పన (Design) చేసిన గమ్యంవైపు అందర్నీ కలుపుకొని వెళ్ళడం/నడిపించుట.

**కృత్యం 2 : పాఠశాల నాయకుడు - బహుళ పాత్రలు - బాధ్యతలు**

**పద్ధతి : పెద్ద సమూహంతో చర్చ**

**అనుసరణీయ సోపాలు (Suggested Steps)**

- పాఠశాల నాయకులు చేపట్టిన వివిధ కార్యక్రమాలు వారు వివిధ రంగాలలో చేసిన అభివృద్ధి కృషిని వారు బహుళ బాధ్యతలు, బహుళ పాత్రలు నిర్వహించి సాధించిన విజయాలు పంచుకుంటారు.
- పాఠశాలల నాయకత్వ అభివృద్ధి జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం-2015, ఏడు ప్రధాన రంగాలకు ప్రధానోపాధ్యాయులు అనుసరించిన ఉత్తమ విధానాలను సౌకర్యకర్త అనుసంధానం చేస్తారు.
- సౌకర్యకర్త (Facilitator) ప్రతి ప్రధాన రంగం గురించి వివరణాత్మకంగా వివరించడమే కాక, పాఠశాలల సంపూర్ణ సమగ్ర వికాసానికి ప్రధానోపాధ్యాయుల గురుతర బాధ్యత ఏమిటో వివరిస్తారు.

పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభ్యసన పరిస్థితులు పాఠశాలల్లో స్థిరీకరించే నాయకులుగా నాణ్యమైన బోధనాభ్యసన ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేసే వారుగా ఉండాలని సౌకర్యకర్త శిక్షణార్థులకు తెలియజేయాలి.




**ప్రధానోపాధ్యాయుల కోసం స్పందనాత్మక ప్రశ్నలు**

**(Reflective questions for Head Teachers)**

- మీరు ప్రతిదినం ఎలా గడుపుతారు? బృందాన్ని నడిపిస్తూనా .... పర్యవేక్షిస్తునా .... పరిపాలిస్తునా .... లేక మరే విధంగా నైనా మీరు నిర్వహిస్తున్నారా?
- ఏ బాధ్యతలు విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి పనికొస్తాయో వివరించండి.
- మీ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడానికి మీరు బహుళ పాత్రలకు సమయం కేటాయిస్తున్న ఉపయోగపడుతుందో వివరించండి.
- విద్యార్థుల అభ్యసన ఫలితాల సాధనకు అభ్యసనాభివృద్ధికి సమగ్ర అభ్యసనానికి పాఠశాల నాయకులుగా మీ పాత్రను వివరించండి.

## వ్యవస్థాగత / సంస్థాగత విద్యాధికారుల కోసం స్పందనాత్మక ప్రశ్నలు

**(Reflective questions for System Level Functionaries)**

క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ మండల రిసోర్స్‌పర్సన్, యం.ఈ.ఓ. డిప్యూటీ డీఈవో డీఈవో, ఆర్.జె.డి.

- ఎలిమెంటరీ పాఠశాలల విద్యా పరిస్థితులు / సందర్భాలలో విద్యావిషయక మద్ధతునిచ్చే పరిపాలన అధికారిగా మీరు నిర్వహించే ప్రధానపాత్ర ఏమిటి?
- విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి, అభ్యసన ఫలితాల సాధనకు విద్యా విషయక నాయకుడుగా మీరు అమలు చేస్తున్న మూడు ప్రధాన వ్యూహాలు రాయండి.

### కీలక సందేశాలు

- పాఠశాల అభివృద్ధి అంటే నిధుల వినియోగం, మౌలిక సౌకర్యాల కంటే అతీతమైనది. అంటే అభ్యసన సంస్కృతిని పెంచుతూ బోధనాభ్యసన ప్రక్రియలలో సమూల మార్పులు తెచ్చేది.
- పాఠశాలలను నడపడమంటే విద్యావిషయిక పర్యవేక్షణ ద్వారా బోధనాభ్యసన ప్రక్రియలను సంస్కరించడంతో పాటు పాఠశాలల్లో అభ్యసన సంస్కృతిని అలవాటు చేయడం తద్వారా పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచడం.

### విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి విద్యానాయకత్వం

### (Academic Leadership for Improving Student Learning)

| విభాగం-2 | | |
|---|---|---|
| | కార్యక్రమాలు | సమయం (ని॥లలో) |
| 1 | క్రియాశీల అభ్యసన సూత్రాలు అమలు చేయడం | 30 |
| 2 | పాఠశాల నాయకులుగా బోధనా విధానాల జ్ఞానాన్ని అర్థం చేసుకోవడం - అమలు చేయడం | 30 |
| 3 | పాఠశాలల్లో విద్యా విషయక పర్యవేక్షణ | 50 |

**కృత్యం 1 : క్రియాశీల అభ్యసన సూత్రాలపై సానుకూల దృక్పథం-అభివృద్ధి**
**(Developing perspective or active learning principles)**

**పద్ధతి : పెద్ద సమూహంలో చర్చ**

**అనుసరణీయ సోపానాలు (Suggested Steps)**

- సౌకర్యకర్త పెద్ద సమూహానికి "యువశాస్త్రవేత్తల"పై వీడియో ప్రదిర్శంచాలి. వీడియో వనరు (Video Source) మాడ్యూల్‌లో ఇవ్వడం జరిగింది.
- వీడియోలో చూపించిన బోధనాభ్యసన ప్రక్రియలపై సౌకర్యకర్త (Facilitator) చర్చను ప్రారంభిస్తారు. పాల్గొన్న శిక్షణార్థులను ప్రతిస్పందించమని అడుగుతాడు.
- వీడియోలో చూపించిన క్రియాశీలక అభ్యసన సూత్రాలను సౌకర్యకర్త చర్చ ద్వారా రాబడతారు.
- క్రియాశీల అభ్యసన సూత్రాల లక్షణాలను పోల్చిచూసి బోర్డు మీద సౌకర్యకర్త రాస్తారు. తర్వాత సెక్షన్ 5.1 (మాడ్యూల్-1) ఇచ్చిన టేబిల్ చూపిస్తారు. ఈ పట్టిక (Table) శిశుకేంద్రీకృత బోధనా విధానం (Child-Centred Pedagogy) దృక్పథం నుండి నిష్క్రియాత్మక (Passive) అభ్యసనం నుండి క్రియాత్మక అభ్యసనానికి మార్పు తెలియచేస్తుంది.

## ప్రధానోపాధ్యాయుల కొరకు స్పందనాత్మక ప్రశ్నలు

1. ఈ వీడియో చూడడం ద్వారా మీకు ఏమి అర్థమైంది?
2. ఈ బోధనా విధానంలో ఉపాధ్యాయుని పాత్ర ఎలా కన్పిస్తోంది?
3. చరిత్ర నిర్మాణం గురించి బోధించడానికి ఉపాధ్యాయుడు ఎలాంటి బోధనాభ్యసన ప్రక్రియను రూపకల్పన చేశాడు?
4. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయుని మాట లెక్కువా? విద్యార్థి మాటలెక్కువా? పోల్చండి.
5. వీడియోలో చూపించిన ఏయే నైపుణ్యాలు, వైఖరులు బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థులు పొందుతారు.
6. ఈ బోధనాపద్ధతి ద్వారా విద్యార్థుల జ్ఞానాత్మక అవసరాలు ఏవి తీరాయి?
7. ప్రధానోపాధ్యాయుడుగా మీరెప్పుడైనా మీ ఉపాధ్యాయులకు శిశు కేంద్రీకృత బోధనా పద్ధతులు / మెలకువలు ప్రదర్శించారా?
8. మీ పాఠశాల బోధనాభ్యసన ప్రక్రియలలో వినూత్న బోధనా విధానాలు (Innovative Techniquees) ప్రవేశపెట్టి మీ ఉపాధ్యాయులను ఎలా ప్రేరేపించారు?

## సంస్థాగత విద్యాధికారులకు / కార్యనిర్వాహకులకు స్పందనాత్మక ప్రశ్నలు

**(C.R.P. M.E.O., Dy. D.E.O. D.E.O, R.J.D)**

- తరగతి గది ప్రక్రియలలో క్రియాత్మక అభ్యసన సూత్రాలను వినియోగించే ప్రాధాన్యతను ఉపాధ్యాయులకు ఎలా తెలియజేస్తారు?

### కీలక సందేశాలు

**(Key Messages)**

- బోధనాభ్యసన ప్రక్రియలలో క్రియాత్మక అభ్యసన సూత్రాలను వినియోగించడం ఆనంద అభ్యసనానికి (Joyful Learning)కు దోహదం చేస్తుంది.
- ఇది పిల్లల జ్ఞానం, నైపుణ్యాలు మరియు వ్యక్తిగత, సామాజిక గుణాల అభివృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుంది.
- బోధనాభ్యసన ప్రక్రియలో క్రియాత్మక అభ్యసన సూత్రాలను జోడించడం వల్ల విద్యార్థుల అభ్యసనాభివృద్ధి జరగడమేకాదు. దీనిని ప్రభావవంతమైన మదింపు సాధనంగా కూడ వినియోగించవచ్చు.

**కృత్యం-2**

**పాఠశాల అధిపతిగా బోధనాశాస్త్ర పరిజ్ఞానం**

**పద్ధతి : పెద్ద సమూహంతో చర్చ : (Large group disscusion) – సమూహ కృత్యం (Group Activity)**

**అనుసరణీయ సోపానాలు (Suggested Steps)**

- పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియలను రూపాంతరం (Transforming) చెందిస్తూ విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగుపరచే సౌలభ్యకర్తలుగా తమ పాత్రను నిర్వర్తించే విధంగా సందర్భాన్ని కల్పిస్తారు. చర్చను నిర్వహిస్తారు.
- శిక్షకుడు / జాతీయ విషయ నిపుణులు / రాష్ట్ర విషయ నిపుణులు పాల్గొన్న శిక్షణార్థులను, భాగస్వాములను అభ్యసన ఫలితాలు (Learning Outcomes) అంటే ఏమిటో పాఠశాల ఆధారిత అభ్యసనం (School Based Assessment) అంటే ఏమిటో వారి అవగాహనను సమూహంతో పంచుకొమ్మని అడుగుతాడు. ఈ భావనలు గురించి సౌలభ్యకర్త స్పష్టత ఇస్తారు. (మాడ్యూల్-1లో సెక్షన్ 5.2 పరిశీలించండి).
- బోధనాభ్యసన ప్రక్రియలు క్రియాత్మక అభ్యసన సూత్రాలను ఆధారం చేసుకొని నిర్వహించాలి. తర్వాత సౌలభ్యకర్త (Facilitator) అభ్యసన భావనను అభ్యసన ఫలితాలు (Learning Outcomes) మరియు మదింపు వ్యూహాలు (Assessment Strategies) ఆధారం చేసుకొని, బోధనాశాస్త్రం విషయ పరిజ్ఞానం (Pedagogical Content Knowledge) ఉపాధ్యాయులు మరియు

ప్రధానోపాధ్యాయులకు లోతైన అవగాహన కల్పిస్తారు. (ప్రధానోపాధ్యాయులు కూడ సబ్జెక్టు బోధనలో నిమగ్న మవుతారు కాబట్టి).

- సౌలభ్యకర్త (Faclitator) బోధనాశాస్త్రం విషయ పరిజ్ఞానం భావన (Pedogogical Content Knowledge) గురించి సంక్షిప్త అవగాహన (Brief Understanding) కల్పిస్తారు. ఇది సబ్జెక్టుల బోధనాశాస్త్ర పరిజ్ఞానానికి సంబంధించిన బోధనా వ్యూహాలను ఉదాహరణలతో వివరిస్తుంది. అంతే కాకుండా విద్యార్థుల పూర్వజ్ఞానం గురించి లోతైన అవగాహనతో పాటు వారి వైవిధ్యభరితమైన అభ్యసన శైలులను పరిగణనలోకి తీసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతుంది.
- ప్రధానోపాధ్యాయులు ఉత్తమ విద్యా విషయక పర్యవేక్షకులుగా వ్యవహరించాలంటే వారి సబ్జెక్టుకు సంబంధించి బోదనాశాస్త్ర విషయజ్ఞానంపై పునశ్చరణ / శిక్షణ పొందాల్సిన అవసరముంది.
- ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను, సంస్థాగత విద్యాధికారులను చిన్న సమూహాలుగా చేయడంతో ఈ సమూహకృత్యం (Group Activity) ప్రారంభమవుతుంది. వీరిని ఏడు గ్రూపులుగా చేస్తారు. మొదటిగ్రూపు : పాఠశాల ఆధారిత అభ్యసనం గురించి, రెండో సమూహం అభ్యసన ఫలితాల గురించి, మూడో గ్రూపు విజ్ఞానశాస్త్ర బోధన గురించి, నాలుగో గ్రూపు భాషల బోధనాశాస్త్రం గురించి, ఐదో గ్రూపు గణితశాస్త్ర బోధన గురించి, ఆరో గ్రూపు సాంఘికశాస్త్ర బోధన గురించి, ఏడో గ్రూపు పరిసరాల విజ్ఞానం బోధన గురించి చర్చిస్తుంది.

సమూహాలలో / గ్రూపులలో ఆయా విషయాంశాలు / సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మరియు సంస్థాగత విద్యాధికారులతో కలిసి కూర్చొని చర్చిస్తూ సౌలభ్యకర్త / శిక్షకుని పర్యవేక్షణలో శిక్షణ / పునశ్చరణ పొందుతారు.

- ఇలా సమాజంలో కలిసి కూర్చున్న ఉపాధ్యాయులు వారికి కేటాయించిన మాడ్యూలు / కరదీపిక, ఇతివృత్తం (theme) గురించి ప్రధానోపాధ్యాయులకు సంక్షిప్తంగా వివరిస్తారు. ఈ సమూహాలలో ప్రధానోపాధ్యాయులలో కలిసి శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు ఈ కరదీపికలపై సామర్థ్య నిర్మాణం గత నాలుగు రోజులుగా పొంది ఉన్నారని గమనించాలి.
- ప్రతి సమూహంలోని ప్రధానోపాధ్యాయుల ప్రతినిధి పెద్ద సమూహంలో చర్చ సందర్భంగా ఈ కింది విషయాలు పంచుకుంటారు.
- చిన్న సమూహాల చర్చల ద్వారా నూతనంగా పొందిన జ్ఞానాన్ని తమ సబ్జెక్టుల విద్యా విషయిక పర్యవేక్షణకు వినియోగించడం గురించి.
- ప్రధానోపాధ్యాయుల అభ్యసనాభివృద్ధి కొరకు అభ్యసన ఫలితాలు, పాఠశాల ఆధారిత మదింపుల అవగాహనను బోధనాభ్యసన ప్రక్రియలలో వారి పాఠశాలల్లో విద్యా విషయిక పర్యవేక్షణకు వినియోగించడం గురించి (అభ్యసన ఫలితాలు, పాఠశాల ఆధారిత అభ్యసనం గురించి బాధ్యతలు అప్పగించిన సమూహాలతో).

## ప్రతిస్పందన ప్రశ్నలు – సంస్థాగత విద్యాధికారులు

సీఆర్పీలు మండల విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు జిల్లా విద్యాధికారులు ప్రాంతీయ పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు (RJDs).

- ఎలిమెంటరీ స్థాయి సబ్జెక్టుల బోధనా శాస్త్ర విషయ జ్ఞానం (Pedagogical conent knowledge) సంస్థాగత విద్యాధికారులు వారి కాంప్లెక్స్, మండల డివిజన్ జిల్లా, జోన్ పరిధిలో విద్యా విషయ పర్యవేక్షణలో భాగంగా తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలను పరిశీలించగల సామర్థ్యం విద్యాధికారులైన మీరు పొంది ఉన్నారా?
- విద్యా ప్రణాళిక (curriculum) అభ్యాసకుని / అభ్యాసి కేంద్రీకృత బోధన (learner cnetred) పాఠశాల ఆధారిత అభ్యసనం (school based assessment) అభ్యసనంలో మదింపు (assesment in learning) సమస్యలు (issues) భావనలు (concepts) గురించి మీ జ్ఞానాన్ని ఎలా అందుకుంటారు? ఎలా విస్తృత పరచుకొంటారు?

**సౌకర్యకర్త గమనించాల్సిన అంశాలు : (Notes for the facilitator)**

- వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణాన్ని గురించి (వివిధ బోధనా శాస్త్రాల సబ్జెక్టులు) కరదీపికలను సమీకృత ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం (నిష్ఠ) నిర్వహించే సమయంలో కరదీపికలను అవగాహన చేసుకొని తెలుసుకోవాలి.
- సాధారణ (generic) మరియు ప్రత్యేక మాడ్యూళ్ళను / కరదీపికలను ghps://hpd.ncert.gov.in వెబ్‌సైట్స్ ద్వారా పొందవచ్చు.
- పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన బోధనాభ్యసన ప్రక్రియలను అభ్యస ఫలితాల అవగాహన మరియు పాఠశాల ఆధారిత అభ్యసనం గురించి అవగాహన కల్పించడానికి ఒకే వేదికపై ఈ శిక్షణా ప్రక్రియ రూపకల్పన చేశారని సౌకర్యకర్తలు, లబ్ధిదారులందరూ గమనించాలి.

### కీలక సందేశాలు
### (Key Messages)

- పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా మీరు వివిధ సబ్జెక్టుల బోధనా శాస్త్ర విషయ జ్ఞానపు (pedogogical content knowledge) మౌలికాంశాలను (basics) 1 నుండి 8వ తరగతుల వరకు అవగాహన చేసుకోవడం ముఖ్యం (ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 1 నుండి 5 తరగతుల వరు సబ్జెక్టుల బోధనా శాస్త్ర విషయ జ్ఞానం మౌలిక అంశాలపై అవగాహన)
- ప్రధానోపాధ్యాయులు పాఠశాల నాయకులుగా, విద్యా విషయిక పర్యవేక్షకులుగా వ్యవహరించా లంటే వివిధ సబ్జెక్టుల "బోధనాశాస్త్ర విషయ జ్ఞానం అవగాహన చేసుకోవాలి.

**కృత్యం 3 : పాఠశాలల్లో విద్యా విషయక పర్యవేక్షణ (Academic Supervision in Schools)**

**పద్ధతి : జట్టుకృత్యం పెద్ద సమూహంతో చర్చ – పంచుకొనుట.**

- సౌలభ్యకర్త విద్యా విషయక పర్యవేక్షణ భావనను గురించి సంక్షిప్తంగా వివరిస్తూ చర్చను ప్రారంభిస్తారు విద్యా విషయక పర్యవేక్షకుల విధులు, బాధ్యతలు పద్ధతులు గురించి వివరిస్తారు (1వ మాడ్యూలులో 5.3 సెక్షన్ సంప్రదించాలి)
- జట్టు కృత్యం ఈ సెషన్‌కు ముందు ఉన్న జట్లతోనే సౌలభ్యకర్త కృత్యాన్ని కొనసాగిస్తారు.
- ఈ సెషన్లో ప్రధానోపాధ్యాయుల జట్టు ప్రక్రియ ప్రధానోపాధ్యాయులు నిర్వహిస్తారు.
- ఈ సెషన్‌లో జట్టులోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా "ప్రధానోపాధ్యాయుని విద్యా విషయక పర్యవేక్షణ షెడ్యూలును ఒక వారానికి రూపకల్పన చేస్తారు. ఈ షెడ్యూలు 1 నుండి 8 తరగతుల వరకు ఉన్న ఎలిమెంటరీ పాఠశాలల కొరకు తయారుచేస్తారు ఉదాహరణ / మాదిరి షెడ్యూలు ఈ కింది పట్టికలో చూడవచ్చు.
- వారానికి షెడ్యూలు తయారుచేసేటప్పుడు భాగస్వాములు / పాల్గొన్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యా విషయక పర్యవేక్షణ అంటే ఏమిటో తెలపాలి ఇందుల్లో ఎప్పుడు? ఏమిటి? ఎలా? కూడ తెలియజేయాలి. ఎప్పుడు – ప్రధానోపాధ్యాయులు తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు ఏమి పరిశీలించాలి? ఎలా? ప్రధానోపాధ్యాయులు తరగతి నిర్వహణ సందర్భంగా, తరగతి ముగిసిన తర్వాత ఏ విధంగా విద్యార్థులను మదింపు చేయాలి? బోధనాభ్యసన ప్రక్రియ ముగిసిన తర్వాత ఏ విధంగా ఉపాధ్యాయులకు పరిపుష్టి (feed back) అందించాలి?
- ప్రధానోపాధ్యాయులు తమ విద్యా విషయక కార్యాచరణ ప్రణాళికలను పెద్ద సమూహంతో పంచుకుంటారు.
- ప్రధానోపాధ్యాయులు వారపు ప్రణాళికలో ఒకటి రెండు రోజులు ఉపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులతో 'సహఅభ్యసనం' చేసే విధంగా ప్రణాళిక రూపకల్పన చేయాలి.

**ప్రధానోపాధ్యాయులకు స్పందనాత్మక ప్రశ్నలు (Reflective Questions for Head Teachers)**

1. బోధనాభ్యసన ప్రక్రియలను తరగతి గదులలో ఏ విధంగా పరిశీలిస్తారు?
2. ఉపాధ్యాయుని బోధనా శాస్త్ర జ్ఞానాన్ని (pedagogical content knowledge) తరగతి గదిలో ఏ విధంగా పరిశీలిస్తారు? ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పొందిన జ్ఞానాన్ని తరగతి గదులలో అమలు చేస్తున్నారా?
3. తరగతి గది ప్రక్రియలలో ఉపాధ్యాయులు ఎంత మేరకు క్రియాత్మక అభ్యసన సూత్రాలను (active learning principles) అమలు చేస్తున్నారు?

4. తరగతి గదిలో అభ్యసన ప్రక్రియల సందర్భంగా, తరగతి ముగిసిన తర్వాత అభ్యాసకుని అభ్యసనాన్ని మదింపు చేయడానికి ఉపాధ్యాయులు అనుసరిస్తున్న పద్ధతులేవి?

| | ఎన్నిసార్లు పరిశీలిస్తారు? (Frequency) | ఏమి పరిశీలించాలి (Generic / Specific) | విద్యార్థులను ఎలా మదింపు చేయాలి? | ఏ విధంగా ఉపాధ్యాయులకు ఇవ్వాలి? (Feedback) |
|---|---|---|---|---|
| | | | | |

## వ్యవస్థాగత విద్యాధికారులకు స్పందనాత్మక ప్రశ్నలు

**(Reflective questions for system level functionaries)**

CRP/M.E.O / Dy. D.E.O / D.E.O.

- మీ స్కూల్ కాంప్లెక్స్, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో విద్యా విషయక పర్యవేక్షకులుగా మీ పాత్ర ఏమిటి?
- మీ స్కూల్ కాంప్లెక్స్, మండలం, డివిజన్ జిల్లాస్థాయిలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల ఆధారిత మదింపును విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి ఉపయోగించే విధంగా ఎలా మీరు ప్రేరణ ఇస్తారు?

### సౌకర్యకర్త గమనించాల్సిన అంశాలు

ఈ శిక్షణ సందర్భంగా సౌకర్యకర్త / శిక్షకుడు (factilitator) ఈ సెషన్లో ప్రధానోపాధ్యాయులు నిర్వహించాల్సిన బహుళ పాత్రలను, బాధ్యతలను గురించి ప్రత్యేకంగా వివరించాలి ప్రధానోపాధ్యాయులు తమ వృత్తిపర అభివృద్ధితో పాటు తమ పాఠశాలల ఉపాధ్యాయుల నిరంతర వృత్తిపర అభివృద్ధికి సహకారం / మద్దతు అందించాలి బృంద నిర్మాణం (team building) నవకల్పనల సంస్కృతిని సృష్టించడం (creating innovations) తో పాటు తల్లిదండ్రులు సమాజ సభ్యులతో మమేకమై పాఠశాలల్లో అభ్యసన ప్రక్రియల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి. తరగతి గది అభ్యసన ప్రక్రియలపై దృష్టిపెడితే ఆశించిన ఫలితాలు రావు ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణం (capaciy building) మరియు విద్యార్థుల సమగ్ర వికాసం పై దృష్టి

పెట్టాలి. ఉదాహరణకు ప్రభావవంతమైన పాఠశాల బృందం (ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ) విద్యార్థుల వ్యక్తిగత సాంఘిక లక్షణాలను అభివృద్ధి చేస్తూ తద్వారా విద్యార్థుల అభ్యసనాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి మార్గం సుసమం చేయవయ్చు.

- సామాజిక వనకులను బోధనాభ్యసన ప్రక్రియలలో సమీకృతం చేయడం అనే వ్యూహాల ద్వారా విద్యార్థులకు ఉత్తమ అభ్యసన అవకాశాలు కల్పించవచ్చు.

అలాగే పాఠశాలల సంపూర్ణ అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములను చేయడం ద్వారా విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగుపరచవచ్చు.

- పాఠశాలల్లో ఆవిష్కరణల సంస్కృతిని కల్పించే విధంగా ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రోత్సహించాలి దీనివల్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రయోగాలు, అన్వేషణలు చేసి, నూతన, సృజనాత్మక ఆలోచనలు చేసి అభ్యసనంలో ప్రగతి సాధిస్తారు.

**పాఠశాలల్లో అభ్యసన సంస్కృతిని సృజించడం / కల్పించడం**

| సెషన్-3 | | |
|---|---|---|
| | కృత్యాలు (Activities) | సమయం |
| 1 | ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతిబింబ / పర్యాలోచన చేసే అభ్యాసకులు / ఆచరణశీరులు (Teachers and Head teachers as reflective practioners) | 30 ని॥లు |
| 2 | విద్యార్థుల అభ్యసన ఫలితాల అభివృద్ధికి బృంద అభ్యసనం (Team learning for improving indent learning outcomes) | 45 ని॥లు |

**కృత్యం 1 : స్పందనాత్మక ఆచరణశీలురుగా ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు**

**(Team learning for imporving indent learning outcomes**

**పద్ధతి (Method) : సామూహిక చర్చ – వ్యక్తిగత కృత్యం (Large group discussion followed by individual activitiy)**

**సూచిత సోపానాలు (Suggested Steps)**

- మాడ్యూల్ 1 సెక్షన్ 6.1 లో ఇచ్చిన గ్రాఫిక్ సౌకర్యకర్త చూపించి ఉపాధ్యాయుడు తన వృత్తిపర అభివృద్ధికి పెంపొందించుకుంటాడో తెలియజేస్తాడు.

- సౌకర్యకర్త / శిక్షకుడు పెద్ద సమూహచర్చలో పాల్గొన్న వారిని గ్రాఫిక్ నుండి వారేమి అవగాహన చేసుకున్నారో ప్రశ్నిస్తాడు. పాల్గొన్న ఉపాధ్యాయులు తమ పరిశీలనల అవగాహనను రెండు సిద్ధాంతాల మధ్య భేదాన్ని సమూహంతో పంచుకుంటారు. ఈ రెండు సిద్ధాంతాలు :

- 'జ్ఞానం' ఉపాధ్యాయుడు అందిస్తాడు అంటే ఉపాధ్యాయుని ద్వారా విద్యార్థికి అందేది.
- తరగతి గదిలో విద్యార్థులు తమ అనుభవాల ఆధారంగా జ్ఞాన నిర్మాణం చేసుకొనే విధంగా ఉపాధ్యాయులు తగిన అనుకూల పరిస్థితులు కల్పిస్తారు. విద్యార్థుకు తమ అనుభవాల ఆధారంగా నిర్మించుకునే జ్ఞానానికి అవసరమైన మద్ధతునిస్తూ అవసరమైన సవరణలు చేస్తారు.
- ఈ గ్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని సౌకర్యకర్త / (facilitator) శిక్షకుడు (trainee) పాల్గొన్న ప్రధానోపాధ్యాయులను తమ బోధన అభ్యాసం (teaching practice) గురించి ప్రతిస్పందించమని అడుగుతారు.
- ఇదే సందర్భంగా, సౌకర్యకర్త / శిక్షకుడు ప్రతిస్పందనను (reflection) శిక్షణార్థులు / ఉపాధ్యాయులు / భాగస్వాములు ఒక వ్యూహంగా (strategy) సాధనంగా తమ బోధన అభ్యాసాన్ని (teaching practice) విమర్శనాత్మకంగా పరీక్షించుకునే ప్రాధాన్యతను గురించి వివరిస్తారు (మాడ్యూల్ / సెక్షన్ 6.1)
- శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు వ్యక్తిగత కృత్యంగా తాము ఇటీవల బోధించిన తమ తరగతి గది బోధనాభ్యసన అభ్యాసం (teaching practice) గురించి విమర్శనాత్మక పరిశీలనలు అందరితో పంచుకుంటారు.
- ఇదే సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాము ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు బోధించిన తరగతి బోధన అభ్యాసం (teaching practice) గురించి ప్రతిస్పందించవచ్చు లేనియో ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలకు సంబంధించి ఏ సంఘటన గురించి అయినా ప్రతిస్పందించవచ్చు ఉదాహరణకు ఒక ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాల నిర్వహణలో సమాజ సభ్యులు కల్పిస్తున్న ఆటంకాలు అనే సవాలును ఎదుర్కొన్న విధానం గురించి వివరించవచ్చు సమాజ సభ్యులు పాఠశాల అభివృద్ధికి సహకరించడానికి ప్రధానోపాధ్యాయులు తాము అమలు చేసిన నూతన వ్యూహాలు గురించి వివరించవచ్చు.
- ఈ సందర్భంగానే సౌకర్యకర్త / శిక్షకుడు నిరంతర ప్రతిస్పందన (continuous reflections) గురించి అది ఎలా బోధన నైపుణ్యాలు, నాయకత్వ నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగపడుతుందో పునరుద్ఘాటిస్తాడు. పురాతన విధానాలు, మూడు ధోరణులను స్వీయ విశ్లేషణ చేసుకొని కొత్త విధానాలు, సృజనాత్మక పరిష్కారాలు అమలు చేసి సవాళ్ళను అధిగమించవచ్చునని తెలియజేస్తాడు. ప్రతిస్పందన ఒకరి నమ్మకాల వ్యవస్థను మనో వైఖరులను విమర్శనాత్మకంగా పరిశీలించడానికి ఉపయోగపడే ముఖ్యమైన సాధనం.

**ప్రధానోపాధ్యాయులకు ప్రతిస్పందనాత్మక ప్రశ్నలు (Reflection questions for Head Teachers)**

- "ప్రతిస్పందన" (reflection) అనగా మీకేమి అర్థమైంది? అవగాహన అయింది?

- ఎప్పుడైనా మీరు ప్రతిస్పందనలో నిమగ్నమైనారా? (engage) మీ పాఠశాల సందర్భంలో అది మీకెలా ఉపయోగపడింది?
- మీ పాఠశాలల బోధనాభ్యసన ప్రక్రియలలో పర్యాలోచన అభ్యాసాన్ని (reflective practice) ప్రధానాంశంగా / కేంద్రంగా ఎలా మలుస్తారు?
- ప్రధానోపాధ్యాయులుగా మీరు మీ పాఠశాలల్లో ఉపాధ్యాయులను పర్యాలోచన అభ్యాసకులుగా (reflective practictioners) గా మార్చడానికి ఎలాంటి ప్రేరణ కల్పిస్తారు?
- ప్రధానోపాధ్యాయులుగా మీ నాయకత్వ అభ్యాసాలు / నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవడానికి / మెరుగుపరచుకోవడానికి ప్రతిస్పందన (reflection)ను ఎలా అనుసంధానం/సమీకృతం చేస్తారు?

## వ్యవస్థాగత / సంస్థాగత వ్యక్తులు / అధికారులకు ప్రతిస్పందనాత్మక ప్రశ్నలు

సీఆర్పీలు, యంఈవోలు, డిప్యూటీ విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు

- మీ వృతిపర అభివృద్ధిని మెరుగుపరచుకోవడానికి ప్రతిస్పందన (reflection) ఒక సాధనంగా ఎలా వినియోగిస్తారు?

**సౌకర్యకర్తకు సూచనలు (Notes for the facilitator)**

- పాఠశాలల్లో ఉత్సాహ పూరిత వాతావరణం (vibrant culture) నెలకొనాలంటే పర్యాలోచన / ప్రతిబింబ అభ్యాసం (reflective practice) ఒక సమీకృత భాగం / విడదీయరాని భాగమని శిక్షణార్థులకు సౌకర్యకర్త తెలియజేయాలి.

**కీలక సందేశాలు**

**(Key Messages)**

- మన నమ్మకాల వ్యవస్థ (belief systems) వైఖరులు (attitudes) జ్ఞాన స్థాయిలు (levels of knowledge) మరియు నైపుణ్యాలు (skills) మార్చుకోవాలన్నా (modify) పెంచుకోవాలన్నా (upgrade) ప్రతిస్పందన (reflection) ఒక ముఖ్య సాధనం.
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో ప్రతిస్పందనాత్మక / పర్యాలోచక అభ్యాసం (reflective practice)లో నిమగ్నం కావడం వల్ల అభ్యసన సంస్కృతి పాఠశాలల్లో ప్రముఖంగా మెరుగుపడుతుంది.

## కృత్యం - 2

**విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదల కొరకు బృంద అభ్యసనం**
**(Team learning for improving student learning outcomes)**

**పద్ధతి : సమూహచర్చ - తదుపరి వ్యక్తిగత కృత్యం**
**(Large group discussion and individual activity)**

**సూచిత సోపానాలు (Suggested Steps)**

- "విద్యా విషయిక పరివర్తన దిశగా పాఠశాల" అనే ఇతివృత్తం (theme) ఆధారంగా ఒక మాదిరి / నమూనా ఉపాధ్యాయ సమావేశం (mock staff meeting) సౌకర్యకర్త / శిక్షకుడు నిర్వహించే ప్రణాళిక రూపొందించాలి. అతడు / ఆమె (సౌకర్యకర్త) పది పన్నెండుగురు శిక్షణార్థులను నమూనా ఉపాధ్యాయ సమావేశం నిర్వహణలో పాత్రధారణ (role play)లో పాల్గొనాల్సిందిగా కోరతారు. సౌకర్యకర్త ఈ నమూనా ఉపాధ్యాయ సమావేశంలో ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పాల్గొన్న పది, పన్నెండు మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల పాత్రలు ధరిస్తారు.
- పాత్రధారణ (role play) ముందస్తు అభ్యాసంగా ఉపాధ్యాయుల పాత్రలు ధరించడానికి స్వచ్ఛందంగా ముందు కొచ్చిన ఉపాధ్యాయులను ఈ కింది అంశాలపై ఊహాత్మక సమాచారం (hypothetical data) సిద్ధం చేయమని అడుగుతారు.
    1. తరగతి గదులలో నూతన / నవ్య బోధనాభ్యసన ప్రక్రియలు (New innovatie teaching learning practices).
    2. విద్యార్థుల అభ్యసనానికి ఉపయోగించిన మదింపు వ్యూహాలు (Assesment strategies used for student learning) అభ్యసనంలో మదింపు (Assesment in lerning) అభ్యసనం కొరకు మదింపు (Assesment for learning).
    3. ఐదుగురు విద్యార్థుల అభ్యసన ఫలితాలు / విభిన్న సామాజిక ఆర్థిక నేపథ్యాలు గల విద్యార్థులవి) రెండు కాల వ్యవధులలో నమోదు చేసినవి (Af two interwals of recording).
- శిక్షణార్థులు రోల్ ప్లే / పాత్రధారణకు సిద్ధం కావడానికి 15 నిమిషాల సమయం సౌకర్యకర్త కల్పిస్తాడు.
- 15 నిమిషాల తర్వాత సౌకర్యకర్త (facilitator) మాదిరి ఉపాధ్యాయ సమావేశం (mock staff meeting) నిర్వహిస్తాడు.
- పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పాత్రధారణ చేస్తున్న సౌకర్యకర్త / శిక్షకుడు (facilitator trainee) విద్యార్థుల అభ్యసన వికాసానికి / మెరుగుదలకు సహకరించే / ప్రతిబింబించే పాఠశాల

దార్శనికతను పంచుతూ / వివరిస్తూ సమావేశాన్ని ప్రారంభిస్తాడు. అలాగే పాల్గొంటున్న ఉపాధ్యాయులను కూడ వారి పాఠశాలల దార్శనికతను గురించి వివరించమంటాడు.

- తర్వాత సౌకర్యకర్త పాల్గొన్న ఉపాధ్యాయులను ఒక్కరొక్కరిని వారి పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియలు మదింపు వ్యూహాలు అమలు చేసిన విధానానికి సంబంధించి రెండు కాల వ్యవధులలో అమలు జరిపి ఎలా విద్యార్థుల అభ్యసన ఫలితాలలో పురోభివృద్ధి కనిపించిందో తెలుపమంటాడు కొందరు ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసాన్ని మెరుగుపరచడానికి తాము పలు సవాళ్ళను ఎదుర్కొన్నామని తెలుపగా ఉపాధ్యాయులందరూ సమిష్టిగా సవాళ్ళను పరిష్కరించాలి అనే నిర్ణయానికి రావాలి.
- సౌకర్యకర్త ఈ సమావేశాన్ని విద్యార్థుల అభ్యసనం మరియు ప్రత్యేకించి అభ్యసన ఫలితాలను మెరుగు పరచడానికి ఈ సమావేశాన్ని ఉపయోగించుకోవాలి. ఇంతే కాకుండా ఈ సమావేశాన్ని తోటి వారు / తోటి ఉపాధ్యాయులు తమ ఉత్తమ బోధనా విధానాలు పంచే వేదికగా, విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి ఉపయోగపడే మదింపు వ్యూహాలు పంచే వేదికగా సృజనాత్మకంగా నిర్వహించాలి.
- ఉపాధ్యాయుల సమావేశాలు బోధనాభ్యసన వైవిధ్యంతో కూడిన విద్యార్థుల సమస్యలు, విద్యార్థుల అభ్యసన శైలులు విద్యార్థుల అభ్యసన వికాసానికి సంబంధించిన నూతన బోధనా విధానాలు చర్చించే వేదికలు కావాలి. సమావేశం ఉపాధ్యాయుల మధ్య అర్థవంతమైన చర్చ జరిగే విధంగా, పర్యాలోచన చర్చ (reflective diagluge) జరిగే విధంగా చూడాలి.
- ఈ సమావేశాన్ని సౌకర్యకర్త తన ఉత్తమ బోధనా విధానం పంచే లేక విద్యార్థుల అభ్యసనాభివృద్ధిని గురించి తెలిపే నూతన / నవ్వ బోధనా విధానాలు ప్రదర్శించే వీడియో ప్రదర్శనల వేదికగా ఉపయోగించుకోవాలి. ఇవి విద్యార్థుల అభ్యసన ఫలితాలు పెంచడానికి ఉపాధ్యాయులకు ఉపయోగపడేవిగా ఉండాలి.
- ఈ సమావేశం బోధనాభ్యాసం (teaching practice) మదింపు వ్యూహాలు విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి ఏవిధంగా ఉపయోగపడతాయో వీటి అమలుకు సంబంధించి అనుసరణీయ ప్రణాళికలు మదింపు చేయడానికి 15 –20 రోజుల తర్వాత సమావేశం కావాలనే నిర్ణయంతో ముగుస్తుంది ఈ అనుసరణీయ ప్రణాళికలు గురించి తర్వాతి సమావేశంలో ప్రతి ఉపాధ్యాయునితో సమీక్షిస్తామని తెలియజేయాలి / నిర్దేశించాలి.

## ప్రధానోపాధ్యాయులకు స్పందనాత్మక ప్రశ్నలు (Reflective Qestions for Head Teachers)

1. ప్రధానోపాధ్యాయులుగా మీ పాఠశాలలో విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి, అభ్యసన ఫలితాల సాధనకు, మెరుగుదలకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించారు?

2. విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి ఉపయోగపడే బోధనాభ్యసన ప్రక్రియలు మరియు మదింపు వ్యూహాలను అమలు చేయడానికి ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులకు మీరెలా సహకరిస్తారు.

3. విద్యార్థుల అభ్యసన ఫలితాల అభివృద్ధిని మీరెలా అంచనా వేస్తారు? కొలుస్తారు.

4. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన వికాసానికి పాఠశాలల్లో మీరనుసరిస్తున్న పద్ధతులు ఈ కింది వాటిలో ఏవి?

   1. ఉపాధ్యాయుల నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి (Professional development of teachers).
   2. పాఠశాల – సమాజం సంబంధాలు బలోపేతం చేయడం (Strengthening school community relations).
   3. ఇరుగు పొరుగు పాఠశాలల నుండి నేర్చుకోవడం (Learning from neighbourhood schools).
   4. విద్యార్థులను నూతన ప్రదేశాలకు, ప్రకృతి సందర్శనలకు తీసుకెళ్ళడం (Teaking students to respective visits / nature visits).
   5. విద్యార్థులకు ప్రయోగాలు చేసే అభ్యసన అవకాశాలు కల్పించడం (Providing learning opportunities to .................. for experiment option).
   6. అంతర పాఠశాల సందర్శనలు (Inter school visits).
   7. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులలో సృజనాత్మకత (creativity) నవకల్పనలు (innovations) ప్రోత్సహించడం (encouraging creativity and innovation among students and teachers).

## సంస్థాగత వ్యక్తులకు / విద్యాధికారులకు స్పందనాత్మక ప్రశ్నలు

సీఆర్పీ / యంఈవో / డిప్యూటీ డీఈవో / డీఈవో / ఆర్‌జెడి

- విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి సీఆర్పీ / యంఈవో / డిప్యూటీ డీఈవో / డీఈవోలుగా మీ పాత్రను వివరించండి.
- స్కూల్ కాంప్లెక్స్ / బ్లాక్ (మండల) / డివిజన్ / జిల్లా స్థాయిలలో గల వివిధ వేదికలు / సమావేశాలతో విద్యార్థుల అభ్యసన వికాసానికి సంబంధించిన బలమైన దార్శనికత (strong vision) ను ఏ విధంగా ఉపయోగిస్తారు?
- మీ స్కూల్ కాంప్లెక్స్ / మండల / డివిజన్ / జిల్లా స్థాయిలలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులకు ఉత్తమ బోధనా విధానాలు పంచే ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తారు?

**సౌకర్యకర్త / సౌలభ్య కర్త గమనించాల్సిన అంశాలు (Notes for the factilitator)**

భాగస్వామ్య దృష్టిని పెంపొందించడం / నిర్మించడం, బృంద అభ్యసనానికి (team lerning) అవకాశాలు కల్పించడం, పాఠశాలలలో ఉత్సాహ భరితమైన / ఉత్సాహం నిండిన అభ్యసన సంస్కృతికి నెలకొల్పడం / కల్పించడాన్ని గురించి దృష్టి సారించాలి.

మాడ్యూల్ - 1 సెక్షన్ - 2 లో ప్రభావవంతమైన ఉపాధ్యాయ సమావేశాలు ఎలా నిర్వహించాలో మార్గదర్శక సోపానాలు వివరించడం జరిగింది.

**కీలక సందేశాలు (Key Messages)**

- పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అనుకూల / ప్రోత్సాహకర / సహాయకారి అభ్యసన సంస్కృతి కల్పించాలి.
- విద్యా విషయిక పర్యవేక్షణకు మరియు విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగుపరచడానికి ఉపాధ్యాయుల సమావేశం సరియైన వేదిక.

**కరదీపిక 2 :**

## పూర్వ పాఠశాల విద్య / పూర్వ ప్రాథమిక పాఠశాల విద్య (Pre-School Education)

ఈ పూర్వ పాఠశాల విద్య కరదీపిక పూర్వ పాఠశాల విద్యాస్థాయి 4 నుండి 6 సంవత్సరాల విద్యార్థులకు బోధించే విధానాలు మరియు పూర్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణాంశాల గురించి, శిక్షణ ఇచ్చే విధానాలు గురించి, శిక్షణ ఇచ్చే విధానాల గురించి ప్రధానోపాధ్యాయులు నిర్వహించాల్సిన కీలక బాధ్యతను గుర్తు చేస్తుంది. ప్రాథమికస్థాయి తరగతులతో పాఠశాలల ప్రధానోపాధ్యాయులది ప్రధానపాత్ర అని ఈ మాడ్యూల్ అవగాహన కల్పిస్తుంది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్వప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రారంభ అక్షరాస్యత (Early Literacy) ప్రారంభ సహితం నైపుణ్యాలను పూర్వ ప్రాథమిక దశ పిల్లలలో పెంపొందించే బోదనా విధానాలను అవగాహన చేసుకొని పూర్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షకులుగా మారి శిక్షణ ఇవ్వగలవారుగా ఈ కరదీపిక సామర్థ్య నిర్మాణం చేస్తుంది. 5వ రోజు శిక్షణ నేర్చుకున్న ప్రధాన అంశాలతో ముగుస్తుంది.

| సెషన్-4 | | |
|---|---|---|
| | కృత్యాలు (Activities) | సమయం |
| 1 | పూర్వ పాఠశాల విద్యను నడపడం ప్రాథమిక / ఎలిమెంటరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రధాన బాధ్యత (Prime-responsibility) | 60 ని॥లు |
| 2 | తొలి / ప్రారంభ అక్షరాస్యత మరియు ప్రారంభ / తొలి గణిత కృత్యాల నిర్వహణ ప్రణాళిక రచించడం నిర్వహించడం | 45 ని॥లు |

**కృత్యం 1 : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యను నడపడం ఎలిమెంటరీ మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధాన బాధ్యత**

**పద్ధతి : పెద్ద సమూహపు చర్చ – సమూహ కృత్యం – తర్వాత మాదిరి పఠనం (Sample reading)**

**సూచిత సోపానాలు (Suggested Steps)**

- సౌకర్యకర్త / సౌలభ్య కర్త ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను 1 నుండి 3 వరకు ప్రతిస్పందనాత్మక ప్రశ్నలపై ప్రతిస్పందించమని అడుగుతాడు.
- ప్రతిస్పందనలు స్వీకరించే / వినే సందర్భంగా సౌకర్యకర్త పూర్వ పాఠశాల విద్య అంటే ఏమిటి? ఎందుకింత ప్రాధాన్యత అనే అంశాన్ని నైపుణ్యవంతంగా విషయంతో సమీకృతం చేస్తాడు.
- తర్వాత సౌలభ్య కర్త / సౌకర్యకర్త పాల్గొన్న శిక్షణార్థులను ఆరు సమూహాలుగా విభజించి పసిప్రాయుడు పిల్లలో ఎలా అభ్యసిస్తారు? అని ప్రశ్నిస్తారు.
- సమూహాలు / జట్లు భౌతిక మరియు చాలక అభివృద్ధి (Physical and motor development) సామాజిక ఉద్వేగాభివృద్ధి (Socio and emotions development) సృజనాత్మక కళ మరియు అభివ్యక్తి (Creative art and expression) భాషాభివృద్ధి మరియు ప్రారంభ / తొలి అక్షరాస్యత (Langauge development and early literacy) పర్యావరణ స్పృహ మరియు అవగాహన (Environmental awareness) గణిత తార్కికత (Mathematical reasoning).
- జట్టు సభ్యులు వివిధ రంగాలు / డొమెన్ల గురించి పెద్ద సమూహంలో తమ కృత్యాలు పంచుకుంటున్న సందర్భంగా సౌకర్యకర్త బోర్డు మీద "పూర్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రూపకల్పిన చేయాల్సిన కృత్యాలకు సంబంధించిన కారకాలను గమనంలోకి తీసుకోవాలి" అని రాస్తాడు.
- సౌకర్యకర్త పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను మదింపు చేసే పద్ధతుల గురించి వాటి ప్రాధాన్యత గురించి సంక్షిప్తంగా చెబుతాడు.
- తర్వాత సౌకర్యకర్త ప్రధానోపాధ్యాయులను 4-6 వరకు గల స్పందనాత్మక ప్రశ్నలను అడుగుతాడు పూర్వ ప్రాథమిక పాఠశాలకు ప్రాథమిక పాఠశాలకు మధ్య గల సంధానాలను గురించి పాల్గొన్న వారు శిక్షణార్థులు / ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుతుండగా సౌకర్యకర్త బోర్డు మీద రాస్తాడు పేజీ సంఖ్య 8లో ఇచ్చిన చిత్రంతో (figure) పాటు గల స్పందనలను అనుసంధానిస్తాడు సౌకర్యకర్త చిత్రాన్ని అందరికీ చూపించి ఏకీకరణ చేయమని (consolidate) సూచిస్తాడు.
- సౌకర్యకర్త పూర్వ ప్రాథమిక పాఠశాల రోజువారీ షెడ్యూలును మాడ్యూల్ / కరదీపికలో పొందుపరచిన నమూనా (sample) అందరికీ అందిస్తాడు.

- రోజువారీ షెడ్యూలు నమూనాను ఉపాధ్యాయులు / ప్రధానోపాధ్యాయులు సంస్థాగత విద్యాధికారులు చదువుతారు. హార్డ్ కాఫీలు అందుబాటులో లేకపోతే నమూనాను స్క్రీన్ పై ప్రదర్శిస్తారు.
- సమయం ఉంటే, పాల్గొన్న శిక్షణార్ధులను సౌకర్యకర్త జట్లుగా విభజిస్తాడు పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో రోజువారీ షెడ్యూలుకు సంబంధించిన ఇతర వృత్తాలపై ఒక నమూనాను తయారుచేయమని చెబుతాడు.

## ప్రధానోపాధ్యాయులకు స్పందనాత్మక ప్రశ్నలు

1. పూర్వ పాఠశాల విద్య అనగానేమి?
2. పూర్వ ప్రాథమిక పాఠశాల చురుకైన పెట్టుబడి (smart investment) అని మీరు భావిస్తున్నారా?
3. సమగ్ర శిక్షా పథకంలో పూర్వ ప్రాథమిక పాఠశాల ఔచిత్య మేమిటి?
4. ప్రధానోపాధ్యాయులుగా సంస్థాగత విద్యాధికారిగా పూర్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల మధ్య సంధానం ఎందుకు ఉండాలని భావిస్తున్నారు? ఆలోచిస్తున్నారు?
5. పాఠశాల నాయకులుగా పూర్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులతో తమ అనుభవాలు, అభ్యసనాన్ని పంచుకోవడానికి ఒకే వేదిక మీదకు తీసుకురావడానికి ఎలాంటి చర్యలు చేపడతారు?
6. పూర్వ ప్రాథమిక పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు బలమైన పరివర్తన / సంధానం నిర్మించడానికి అనుసరించే ముఖ్య వ్యూహాలు ఏవి (5-6)

## సంస్థాగత విద్యాధికారులకు ప్రతిస్పందన ప్రశ్నలు
**(Reflective Questions for System level functionaries)**

స్కూల్ కాంప్లెక్స్ / మండల రిసోర్స్ కేంద్రం / ఉప విద్యాధికారి / ప్రధానోపాధ్యాయులు
మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారి

## సౌకర్య కర్తకు సూచనలు (Notes for Facilitator)

సౌకర్యకర్త పూర్వ పాఠశాల విద్య మాడ్యూల్ / కరదీపికను పూర్తిగా లోతుగా చదవాలి. సబ్జెక్టు పై లోతైన అవగాహన పొంది మాడ్యూల్‌లో పొందుపరచిన అంశాలన్నీ విస్తృతంగా, వివరణాత్మకంగా శిక్షణార్ధులుగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులకు, సంస్థాగత విద్యాధికారులకు సమగ్ర అవగాహన కల్పించాలి. మాడ్యూల్ / కరదీపిక ఉద్దేశ్యం నెరవేరే విధంగా అదనపు కృత్యాల ద్వారా కూడ అవగాహన కల్పించవచ్చు.

**కీలక సందేశాలు (Key Messages)**

- పిల్లల జీవితాంత అభ్యసనం కొరకు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు సంస్థాగత విద్యాధికారులు పూర్వ పాఠశాల విద్యలో పిల్లల వికాసానికి తగిన అభ్యాసాలపై పునశ్చరణ కల్పించాల్సి అవసరముంటుంది.
- పూర్వ ప్రాథమిక పాఠశాల ప్రాథమిక విద్యనందించే పాఠశాలతో ప్రభావవంతంగా అనుసంధానమయ్యే విధంగా సంస్థాగత విద్యాధికారులు తమ స్కూల్ కాంప్లెక్స్ మండలి జిల్లా పరిధిలో సంపూర్ణ మద్ధతును అందించాలి.

**కృత్యము – 2 : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యలో తొలి / ప్రారంభ అక్షరాస్యత (Early Litearcy) మరియు గణిత కృత్యాలు (Numeracy Activities) గురించి ప్రణాళిక తయారీ – అమలు**

**పద్ధతి : పెద్ద సమూహచర్చ : జట్టు కృత్యం : పెద్ద సమూహ చర్చ మరియు మాదిరి పఠనం (Sample Reading)**

- ఇంతకు ముందు సెషన్‌లోని ప్రధాన అంశాలను వివరిస్తూ, సమీక్ష చేస్తూ 1 నుండి 3 వరకు గల స్పందనాత్మక ప్రశ్నలపై సౌకర్యకర్త చర్చను ప్రారంభిస్తాడు.
- మాడ్యూల్ / కరదీపికలోని సూచనల ఆధారంగా శిక్షణార్థులు స్పందిస్తారు. సౌకర్యకర్త పూర్వ పాఠశాల విద్యకు సంబంధించిన తొలి అక్షరాస్యత / ప్రారంభ అక్షరాస్యత బోధనా విధానాల గురించి అవగాహన కల్పించే పెద్ద సమూహ చర్చను ప్రారంభిస్తారు
- మౌఖిక భాష (oral language) తొలి / ప్రారంభ అక్షరాస్యత మరియు ముద్రిత సామగ్రి అవగాహన (print awareness for early literacy awareness) ధ్వన్యాత్మక అవగాహన (phonological awareness) పుస్తకాలతో బంధం / అనుబంధం (bording with the books) అనేవి.

తొలి / ప్రారంభ అక్షరాస్యతను అభివృద్ధి చేయడానికి కీలక ప్రక్రియలని సౌకర్యకర్త వివరిస్తారు పైన సూచించిన ప్రతి ప్రక్రియ గురించి సౌకర్యకర్త మాడ్యూల్‌లో సూచించిన అంశాలన్నీ వివరించాలి. ముఖ్యంగా ధ్వన్యాత్మీక అవగాహన (phonological) గురించి లోతైన అవగాహన కల్పించాలి. సౌకర్యకర్త పాల్గొన్న శిక్షణార్థులలో 4.5 ప్రశ్నలపై స్పందించమంటారు.

## సమూహ / జట్టు కృత్యం (Group Activity)

సౌకర్యకర్త పాల్గొన్న వారిని రెండు గ్రూపులు / సమూహాలుగా చేస్తారు మొదటి సమూహంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంస్థాగత విద్యాధికారుల సమ్మిళిత సమూహం వీరు తొలి / ప్రారంభ అక్షరాస్యతకు సంబంధించిన వివిధ బోధనా విధానాల పట్టి / జాబితా (list) తయారుచేస్తారు రెండో సమూహం ప్రారంభ గణితం బోధించే విధానాల గురించి (early numeracy) జాబితా తయారుచేస్తారు.

- పాల్గొన్న సభ్యులు జట్లలో మేథోమథనం (brainstorming) చేసిన తర్వాత మొదటి సమూహం /ప్రారంభ అక్షరాస్యత పై పని చేసిన సమూహాన్ని ప్రదర్శన ఇవ్వమని సౌకర్యకర్త అడుగుతారు ఈ విషయం మాడ్యూల్ 15 వ పేజీలో ఉంది రెండో సమూహం ప్రజెంట్ చేసే సందర్భంగా మాడ్యూల్ పేజీ నెం 17 లో ప్రారంభ గణిత భావనల అభివృద్ధికి సంబంధించిన వ్యూహాలను అవకాశాలను సమూహం సూచించిన కృత్యాలను అదనంగా జోడిస్తాడు.
- సౌకర్యకర్త ప్రత్యేకించి పేజీ నెం 17 లో గల ప్రారంభ గణితానికి సంబంధించిన కృత్యాలను వివరణాత్మకంగా వివరిస్తారు.
- ఇవి వర్గీకరణ (classification) పోల్చుట మరియు వరుసక్రమంలో ఏర్పరచుట (compare and seriation) నమూనాలు / మదికులు / విధానాలు (patterning). వరుస క్రమంలో ఆలోచించడం (sequential thinking ) మరియు సమస్యా పరిష్కార నైపుణ్యాలు ( problem solving skills).
- తొలి అక్షరాస్యత / ప్రారంభ అక్షరాస్యత, ప్రారంభ గణిత భావనల గురించి పిల్లల ప్రగతిని ఏ విధంగా మదింపు చేయాలో సౌకర్య కర్త చివర్లో వివరిస్తాడు. (15,16 మరియు 17 వ పేజీలు)

## ప్రధానోపాధ్యాయులకు స్పందనాత్మక ప్రశ్నలు

1. పూర్వ ప్రాథమిక పాఠశాల విద్య బోధనా శాస్త్రం గురించి మీకున్న అవగాహన ఏమిటి?
2. పూర్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసనం అభివృద్ధి చేయడానికి గల రెండు మార్గాలు / వ్యూహాలు / విధానాలు (two ways) ఏవి? (తొలి / ప్రారంభ అక్షరాస్యత ) ప్రారంభ గణిత భావనలు) (Early literacy and early numeracy).
3. తొలి / ప్రారంభ అక్షరాస్యత నైపుణ్యాలు పూర్వ ప్రాథమిక పాఠశాలల పిల్లలలో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కృత్యాలను (specific activities) ను ఎలా నిర్వహిస్తారు?
4. ప్రారంభ గణిత భావనలను పూర్వ ప్రాథమిక విద్యార్థులలో నిజజీవితంతో అనుసంధానించి / జోడించి అభివృద్ధి చేస్తారు?
5. పూర్వ ప్రాథమిక దశ విద్యార్థులలో ప్రారంభ గణిత నైపుణ్యాలు గట్టి పరచడాని బలోపేతం చేయడానికి ఏ రకమైన అభ్యసన కృత్యాలు / అవకాశాలు కల్పిస్తారు.

## సంస్థాగత విద్యాధికారులకు ప్రతిస్పందనాత్మక ప్రశ్నలు
**(Reflective Questions for System level functionaries)**

మీ స్కూల్ కాంప్లెక్స్ / మండలం / జిల్లా పరిధిలో పూర్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తొలి / ప్రారంభ అక్షరాస్యత మరియు ప్రారంభ గణిత భావనల అవగాహన అభివృద్ధికి సంబంధించి మీ

పర్యవేక్షణ సందర్భంగా ఎలాంటి అవకాశాలు కల్పించారో పరిశీలించారా? ఈ అంశాలపై మీరెలా ఉపాధ్యాయులకు మద్ధతు ఇస్తారు?

**సౌకర్య కర్తకు సూచనలు**

సౌలభ్యకర్త పూర్వ ప్రాథమిక పాఠశాల విద్య మాడ్యూల్ / కరదీపికను కూలంకషంగా చదవాలి మాడ్యూల్ నుండి అదనపు కృత్యాలను పరిచయం చేసి మాడ్యూల్ ఉద్దేశాన్ని / తాత్వికతను బలోపేతం / పునర్బలనం (reinforce) చేయాలి.

**కీలక సందేశాలు (Key Messages)**

- పూర్వ ప్రాథమిక దశలోని పిల్లలకు తగిన (appropriate) పూర్వ ప్రాథమిక దశ బోధనాభ్యసన విధానాలు / ప్రక్రియలు అభ్యసన అవకాశాలు కల్పించాలి.
- ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తొలి అక్షరాస్యత మరియు గణిత భావనలను అభివృద్ధి చేసే నైపుణ్యాలు సమీప్టిగా పెంచుకొని పూర్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో పునాది అభ్యసన భావనలు స్థిరీకరించుకొని సజావుగా కొనసాగే విధంగా సామర్థ్య నిర్మాణం చేసుకోవాలి.

**నాటి సమీక్ష (Debate of the Day)**

**కృత్యం - 5వ రోజు సమీక్ష**

**పద్ధతి (Method) : పెద్ద సమూహంతో సమీక్ష (Large group sessional discussion)**

**సూచిత సోపానములు (Suggested Steps)**

- సౌకర్యకర్త శిక్షణార్థులను వలయాకారంలో గాని అర్థవలయాకారంలో కూర్చోమంటారు.
- అతడు / ఆమె శిక్షణ కొరకు పాల్గొన్న వారిని కొద్ది క్షణాలు ప్రశాంతంగా కూర్చోమంటారు.
- సౌకర్యకర్త ఈ క్రింది ప్రశ్నలు అడుగుతారు.
  1. ఈ రోజు చివర్లో మీరెలా అనుభూతి చెందారు? (అనుభూతి (feeling)ను ఒత్తి పలుకుతూ).
  2. నేటి కార్యశాల ద్వారా మీరేమి నేర్చుకున్నారు?
  3. మీ పాఠశాలకు తిరిగి వచ్చిన తర్వాత ఏ మొదటి మూడు అంశాలపై దృష్టి సారిస్తారు? (క్లస్టర్, బ్లాక్, జిల్లా).
  4. మీకు మీ తోటి వారికి ఈ కార్యశాల ఉత్తమ అనుభవాన్నించిందని చెప్పుకోవడానికి రేపు మీరేం చేస్తారు?

**సౌలభ్య కర్త / శిక్షకుడు / మాస్టర్ ట్రినర్ / NRF / SRP లు గమనించాల్సిన అంశాలు**

పై ప్రశ్నలలో మొదటి ప్రశ్న ప్రధానమైనది సాధారణంగా ఈ ప్రశ్నకు పాల్గొన్న శిక్షణార్థులు తామేం నేర్చుకున్నారో / గ్రహించారో చెబుతారు అలా కాకుండా వాళ్ళు ఎలా అనుభూతి చెందారు? అని ప్రశ్నిస్తే ... వివిధ సమాధానాలు వస్తాయి. అవి ... అలసిపోయామని, ప్రోత్సాహం లభించిందని, ప్రేరణ పొందామని, బాధగా అనిపించిందనీ పునరుత్తేజం పొందామని చెప్పవచ్చు, ఈ సందర్భంగా పాల్గొన్న శిక్షణార్థులు అత్యధికులు ప్రతిస్పందించే విధంగా సౌకర్య కర్త చూడాలి. పాల్గొన్న భాగస్వాములు / ఉపాధ్యాయులు తమ అనుభవాలు, పరిపుష్టి (feed back) పంచుకొని రోజంతా కార్యాశాలలో పాల్గొన్ని పొందిన కార్యక్రమం అనుభావం అమలుకు కార్యశీలురుగా మారుతారు. సౌకర్యకర్త మిగిలిన ప్రశ్నలకు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టి 5వ రోజు కార్యశాలను ముగిస్తారు.

## 6వ రోజు

ఆరవ రోజు ప్రధానోపాధ్యాయుడు వ్యవస్థాగత విద్యాధికారులకు పాఠశాల పూర్వవృత్తి విద్య గురించి సామర్థ్య నిర్మాణం చేయడంతో వృత్తి విద్య గురించి సామర్థ్య నిర్మాణం చేయడంతో ప్రారంభమవుతుంది. ఈ సెషన్ ప్రధానోపాధ్యాయులకు వ్యవస్థాగత అధికారులకు ప్రాథమికోన్నత స్థాయి ఎలిమెంటరీ స్థాయిలో పూర్వ వృత్తి విద్య అమలు చేయడం గురించి అవగాహన కల్పిస్తుంది. సమగ్రశిక్ష పథకంలో పూర్వ వృత్తి విద్య పని ఆధారిత కృత్యాలతో బోధనాభ్యసన ప్రక్రియలను అనుసంధానిస్తుంది. ప్రస్తతమున్న ప్రత్యేక కోర్సుగా 6 నుండి 8 తరగతుల వరకు ఉండదు. దీనితో పాటు ఈ మాడ్యూలు భారతదేశ సందర్భానికి సరిపోయే వృత్తివిద్యలు మరియు నైపుణ్యాభివృద్ధి గురించి సమగ్ర అవగాహన కల్పిస్తుంది.

తర్వాత సెషన్ తరగతి బోధనాభ్యసన ప్రక్రియలో లింగ సంబంధిత వివక్ష మరియు మూస విధానాలను గుర్తించడమే కాక ప్రశ్నిస్తుంది. ఈ సెషన్ మరియు తర్వాతి సెషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వ్యవస్థాగత విద్యాధికారులకు వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు లింగ సునిశితత్వం ( gender sensitivity ) పై మద్దతు / శిక్షణ ఇవ్వడానికి పునశ్చరణ కల్పిస్తుంది.

తర్వాత సెషన్ భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం ( Department of School Education and Literacy) ద్వారా అమలు చేస్తున్న వివిధ గుణాత్మక పథకాలు / కార్యక్రమ లక్ష్యాలు మార్గదర్శకాల గురించి సమగ్రమైన అవగాహన కల్పించుకొని పునశ్చరణ శిక్షణ పొందుతారు.

ఆరవ రోజు చివరి సెషన్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ రెండు రోజుల కార్యకాల ద్వారా పొందిన అభ్యసనాలు / అనుభవాలు 'నిష్ఠ' (NISTHA) శిక్షణ ద్వారా పొందిన వాటిని సమీక్షించుకుంటారు. ఈ రెండు రోజులలో ప్రధానోపాధ్యాయులు పొందిన అవగాహన తమతమ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి తద్వారా విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి సమర్థవంతంగా వినియోగిస్తారు.

| సెషన్ | సెషన్ పేరు | సమయం (నిమిషాలలో) |
|---|---|---|
| 1 | పాఠశాలల్లో పూర్వ వృత్తి విద్య (Pre vocational education in school) | 90 |
| 2 | బోధనాభ్యసన ప్రక్రియల్లో లింగ దృక్కోణాలు (Gender dimensions in teaching learning process) | 60 |
| 3 | పాఠశాల విద్యలో పథకాలు (Initiatives in school education) | 60 |
| 4 | ఏకీకృతం / ఏకీకరణ (Consolidation)<br>పాఠశాల ఆధారిత మదింపు కొరకు నాయకత్వం (Leadership for school based assessment)<br>పాఠశాలల్లో నాణ్యమైన విద్యను మెరుగుపరచడ / వికాసం (Quality imporvement in schools) | 90 |
| 5 | కార్యశాల ముగింపు (Closing of the workshop) | 30 |

## మాడ్యూల్ 3 : పాఠశాలల్లో పూర్వవృత్తి విద్య

**(Pre-Vocational Education in Schools)**

| సెషన్-1 | | |
|---|---|---|
| | కృత్యాలు (Activities) | సమయం |
| 1 | పనివిద్య పూర్వ విత్తవిద్యల గురించి అవగాహనను అభివృద్ధి చేసుకోవడం | 90 ని॥లు |
| 2 | ప్రాథమికోన్నత పాఠశాలల్లో పూర్వ వృత్తి విద్యను అమలు చేయడం | 30 ని॥లు |

**కృత్యం-1**

**పనివిద్య కార్యక్రమం మరియు పూర్వవృత్తి విద్య గురించి అవగాహనను అభివృద్ధి చేసుకోవడం**

**పద్ధతి : ఆలోచించు (Think) జట్లుగా (Pairs) పంచు (Share)**

**సూచిత సోపానాలు (Suggested Steps)**

- కింద ఇవ్వబడిన స్పందనాత్మక ప్రశ్నలను పాల్గొన్న ... శిక్షణార్థులు (ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంస్థాగత శిక్షణార్థులకు) సౌకర్యకర్త అడుగుతారు.

- సౌకర్యకర్త శిక్షణార్థులకు 15 నిమిషాలు సమమియిచ్చి జట్లుగా చర్చించుకొని స్పందనలు / ప్రతిస్పందనలను ఏకాభిప్రాయంతో క్రోడీకరించమంటారు.
- జట్లమధ్య చర్చజరిగి అభిప్రాయాలు పంచుకోవడం ద్వారా పెద్ద సమూహం చర్చ కూడ జరుగుతుంది. (Large group discussion).
- సౌకర్యకర్త పెద్ద సమూహంతో చర్చిస్తూ శిక్షణార్థులందరినీ పూర్వవృత్తి విద్యను ప్రవేశపెట్టాల్సిన సందర్భం గురించి మాడ్యూల్‌లో గల ఈ కింది విషయాలపై (topics) పై అవగాహన కల్పిస్తారు.
    - భారతదేశంలో పని ఆధారిత విద్య, దృక్పథాలు.
    - సాధారణ విద్యతో వృత్తి విద్యా నైపుణ్యాలను ఏకీకృతం చేయడం.
    - సమగ్రశిక్షా పథకం ద్వారా 6 నుండి 8 తరగతులకు పూర్వ వృత్తి విద్యను అమలు చేయడం.

**ప్రధానోపాధ్యాయుల కొరకు స్పందనాత్మక ప్రశ్నలు**

1. భారతదేశంలో వివిధ విద్యా కమీషన్లు పని ఆధారిత విద్య గురించి చేసిన పెద్ద సిఫార్సులేవి?
2. పాఠశాలల్లో అమలవుతున్న 'పని అనుభవం కార్యక్రమం' పై మీకున్న అవగాహన ఏమిటి?
3. పాఠశాలల్లో అమలవుతున్న పని అనుభవం కార్యక్రమం గురించి అనుకూలంగా ప్రతికూలంగా మీ స్పందనలు తెలియజేయండి?
4. పాఠశాలల్లో 'పని అనుభవం కార్యక్రమం' అమలుకు సంబంధించిన పరిమితులేమిటి?
5. పని అనుభవం కార్యక్రమం కంటే పూర్వవృత్తి విద్యా కార్యక్రమం ఏ విధంగా భిన్నమైనది?

## సౌకర్యకర్తకు సూచనలు

పాఠశాలలో పూర్వవృత్తి విద్య మాడ్యూల్‌ను సౌకర్యకర్త వివరణాత్మకంగా చదివి మరిన్ని అదనపు కృత్యాలను జోడించి మాడ్యూల్ లక్ష్యాలను, ఉద్దేశాలను, శిక్షణార్థులను సమగ్రంగా అవగాహన చేయించాలి.

**కృత్యం 2 : ప్రాథమికోన్నత / ఎలిమెంటరీ పాఠశాలల్లో పూర్వ వృత్తి విద్యను అమలు చేయడం**

**పద్ధతి : సామూహిక కృత్యం, పెద్ద సమూహంతో పంచుకొనుట.**

- సాధారణ సబ్జెక్టయిన విజ్ఞానశాస్త్రం, భాష సాంఘిక శాస్త్రాలను సమగ్రశిక్ష పథకం ద్వారా 6-8 తరగతులలో నైపుణ్యాధారిత కృత్యాలలో కలిపి అమలు చేసే సందర్భాన్ని సౌకర్యకర్త శిక్షణార్థులకు కల్పిస్తారు.
- శిక్షణలో పాల్గొన్నవారు (ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు వ్యవస్థాగత విద్యాధికారులను) సౌకర్యకర్త గ్రూపులుగా వర్గీకరిస్తారు. ప్రతి గ్రూపును ప్రతి సబ్జెక్టుకు పని ఆధారిత కృత్యాలను డిజైన్ చేయమని అడుగుతారు. ఈ కృత్యాలు పని ప్రపంచానికి ఉపయోగపడే పునాది / మౌలిక నైపుణ్య అవసరాలను అన్వేషించడానికి తోడ్పడుతుంది.

- గ్రూపులలో పని ఆధారిత కృత్యాలను డిజైన్ చేస్తున్న శిక్షణార్థులకు సౌకర్యకర్త సబ్జెక్టులకు తగిన కృత్యాలను చేస్తూ నేర్చుకునే అభ్యసనం (hands on learning) సమస్యా పరిష్కారం (problem solving).

సమూహ ఆధారిత ప్రాజెక్టులు (team based projects) వివిధ రూపాలలో వ్యక్తీకరించే ప్రాజెక్టులు (projects refusing multiple forms of expression) మరియు వివిధ రంగాల జ్ఞానం నైపుణ్యాల సమన్వయ సబ్జెక్టుల కలిగి ఉండాలని సౌకర్యకర్త సూచిస్తారు.

- జట్లలో శిక్షణార్థులు కృత్యాలు రూపకల్పన చేసిన తర్వాత శిక్షణార్థి వారి తయారు చేసిన పని ఆధారిత కృత్యాలను పెద్ద సమూహం ఎదుట ప్రజెంట్ చేయమంటారు.
- చివర్లో సౌకర్యకర్త వృత్తి విద్య, వృత్తి విద్యాకోర్సులు, విద్యా ప్రణాళిక, వృత్తి విద్య ఉపాధ్యాయుల బాధ్యతలు విదులు వృత్తి విద్యలు ఎంపిక చేసుకొని చదివిన విద్యార్థులకు అందుబాటులో ఉండే విద్యావకాశాలు గురించి విస్తృతమైన అవగాహన శిక్షణార్థులకు సౌకర్యకర్త కల్పిస్తారు.

**వ్యవస్థాగత విద్యాధికారులకు స్పందనాత్మక ప్రశ్నలు**

CRPలు, MEOలు, MDEలు, DEOలు

- మీ స్కూల్ కాంప్లెక్స్, మండలం, డివిజన్ మరియు జిల్లాలలో పాఠశాలల విద్యా ప్రక్రియలలో పూర్వవృత్తి, విద్య అవకాశాలను ఏ విధంగా సమీకృతం (integrate) చేస్తారు?
- వృత్తి పూర్వ విద్య గురించి మీ స్కూల్ కాంప్లెక్స్ మండలం, డివిజన్, జిల్లా పరిధిలో వ్యవస్థాగత విద్యాధికారిగా ఉపాధ్యాయులకు మీరు ఎలాంటి మద్ధతు అందిస్తారు?

**సౌకర్యకర్త గమనించాల్సిన అంశాలు**

సౌకర్యకర్త మాడ్యూల్స్ / కరదీపిక సమగ్రంగా చదివి పూర్వ వృత్తి విద్య అంశాలపై లోతైన అవగాహన పొంది మరిన్ని అదనపు కృత్యాలను చేర్చి మాడ్యూల్ ఉద్దేశ్యాన్ని శిక్షణార్థులకు తెలియజేయాలి.

## కీలక సందేశాలు (Key Messages)

- ✓ ప్రస్తుతం 6-8 తరగతులకు అమలులో ఉన్న వృత్తి పూర్వ విద్యను పని ఆధారిత విద్యా కృత్యాలలో సమీకృతం చేయడం బోధనాభ్యసన ప్రక్రియలలో అమలు చేయడం ప్రధాన ఉద్దేశ్యం.
- ✓ ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతులలో పూర్వ వృత్తి విద్యను ప్రవేశ పెట్టడం అమలు చేయడమన్నది తప్పనిసరి.

**కరదీపిక 4 : బోధనాభ్యసన ప్రక్రియలో లింగ దృక్కోణాలు / దృక్పథాలు**

**(Gender dimensions in teaching and learning process)**

| సెషన్-2 | | |
|---|---|---|
| | కృత్యాలు (Activities) | సమయం |
| 1 | లింగ మూసధోరణులు (gender stereotypes) గురించి చర్చను ప్రారంభించుట, బోధనాభ్యసన ప్రక్రియలలో సమానత్వాన్ని సాధించుట. | 620 ని॥లు |
| 2 | పాఠశాలల బోధనాభ్యసన ప్రక్రియలలో లింగ సునిశతత్వం (gender sensivitivity) గురించి చర్చను ప్రారంభించుట. | 30 ని॥లు |

**కృత్యం 1 : లింగ మూసధోరణులు / విధానాల గురించి బోధనాభ్యసనలో ప్రక్రియలు సమానంగా కల్పించడం కొరకు చర్చను ప్రారంభించుట.**

**పద్ధతి : పెద్ద సమూహంలో చర్చ.**

**సూచిత సోపానాలు (Suggested Steps)**

- సౌలభ్యకర్త 'బోధనాభ్యసన ప్రక్రియలలో లింగదృక్పథాలు – ఔచిత్యం' అను కరదీపిక గురించిన ఇతివృత్తాన్ని శిక్షణార్థులకు పరిచయం చేస్తూ 1 నుండి 3వరకు గల ప్రతిస్పందనాత్మక ప్రశ్నలను శిక్షణార్థులను అడుగుతాడు.
- సౌలభ్యకర్త శిక్షణార్థుల ప్రతిస్పందనల ఆధారంగా వారిచేత ఒక కృత్యాన్ని చేయిస్తాడు. ఈ కింది పట్టికను శిక్షణార్థులకు చూపించి ఆడ లేదా మగ లక్షణాలను వర్గీకరించమంటాడు.

| **లక్షణాలు (Characteristics)** | **మగ (Male)** | **ఆడ (Female)** |
|---|---|---|
| ఆధారపడుట (Dependent) | | |
| శక్తివంతమైన / బలమైన (Powerful) | | |
| సమర్థులు (Competent) | | |
| భావోద్వేగపూరిత (Emotional) | | |
| నిర్ణయాలు తీసుకోగలవారు (Decision Makers) | | |
| ఇంటి పనిమనిషి (Housekepeer) | | |
| నాయకులు (Leaders) | | |

| లక్షణాలు (Characteristics) | మగ (Male) | ఆడ (Female) |
|---|---|---|
| నాయకులు (Leaders) | | |
| భయస్తులు (Fearful) | | |
| ధైర్యవంతులు (Brave) | | |
| ఆధిపత్యం గలవారు (Dominant) | | |
| పిరికివారు (Timid) | | |
| పుకార్లు వ్యాప్తి చేసేవారు (Gossip) | | |

పై జాబితా సంపూర్తి అయినదేమీ కాదు. ఈ జాబితాను మీరు మరిన్ని జోడించవచ్చును. ఈ కృత్యం ద్వారా స్త్రీ పురుషులకు సంబంధించిన మూస విధానాల / ధోరణు లక్షణాలను గురించిన అవగాహన కలుగుతుంది.

- సౌకర్యకర్త లింగ సంబంధిత మూస విధానాలు / ధోరణుల లక్షణాలను జాబితా ఆధారంగా శిక్షణార్థుల నుండి ప్రతిస్పందనలు రాబడతారు. ఎందుకు లక్షణాలు స్త్రీలలోనే అధికంగా కన్పిస్తుంది? మగవారిలో కన్పించదు లాంటి ప్రశ్నలను శిక్షణార్థులను అడుగుతారు. వారితో హేతుబద్ధమైన చర్చ చేస్తారు.
- చివర్లో సౌకర్యకర్త శిక్షణార్థులైన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో తరగతి గదులలో బోధనాభ్యసన ప్రక్రియలలో అమలులో ఉన్న లింగ మూస విధానాలు / ధోరణలను గుర్తించడంలో వారు ప్రధానపాత్ర పోషించాలని చెబుతారు.
- సౌకర్యకర్త పాల్గొన్న శిక్షణార్థులను 4వ ప్రతిస్పందనాత్మక ప్రశ్నను అడుగుతారు. ఈ కృత్యం ఆధారంగా శిక్షణార్థుల ద్వారా వచ్చిన ప్రతిస్పందనలను క్రోడీకరిస్తారు.

**ప్రధానోపాధ్యాయుల కొరకు ప్రతిస్పందనాత్మక ప్రశ్నలు**

1. సెక్స్ మరియు లింగం (gender) మధ్య భేదమేమిటి?
2. లింగ మూస విధానాలు / ధోరణులు (gender stereotypes అనగా నేమి?)
3. వివిధ లింగాలకు చెందిన వ్యక్తుల గుణాలు వైఖరులను సెక్స్ ఆధారితంగా ఎంతవరకు సమిష్టిగా పనిచేస్తారు?
4. ప్రధానోపాధ్యాయులుగా మీ ప్రవర్తనలు ఆచరణలో లింగ దృక్పథానికి సంబంఇంచి ఎలా ఉన్నాయి? ఎప్పుడైనా మీ ప్రవర్తన ఇగానీ మీ ఉపాధ్యాయుల ప్రవర్తనలు గానీ లింగ వివక్షతతో ఉన్నట్లు మీ దృష్టికి వచ్చిందా? అలాంటి సందర్భాలలో మీరేం చేశారు?

**సౌకర్యకర్తకు సూచనలు (Notes for the factilitator)**

లోతైన అవగాహన కొరకు 'బోధనాభ్యసన ప్రక్రియలో లింగ దృక్పథాలు' (Gender dimensions in teaching learning) మాడ్యూల్‌ను సౌకర్యకర్త చదివి మాడ్యూల్‌లో సూచించిన అంశాలు గురించి శిక్షణార్థులకు విస్తృత అవగాహన కల్పించాలి. మాడ్యూల్ ఉద్దేశ్యాన్ని పునర్బలనం (reinforce) చేయడానికి అదనపు కృత్యాలను కూడ నిర్వహించాలి.

**కీలక సందేశాలు (Key Messages)**

- లింగమూస విధానాలు / ధోరణుల గురించి మన ప్రవర్తనలను చర్యలను చాల వరకు విమర్శనాత్మకంగా గుర్తించడం ప్రధానం.
- లింగ సమానత్వం తరగతి గది, పాఠశాల ప్రక్రియలో లింగమూస ధోరణులు లేకుండా ఆదర్శవంతమైన ప్రభావవంతమైన ప్రవర్తనలు అమలు చేయడం ప్రధానోపాధ్యాయులకు సవాలుతో కూడుకున్నది.

**కృత్యం 2 : పాఠశాలల బోధనాభ్యసన ప్రక్రియలలో లింగ సునిశితత్వం (Gender Sensitivity) గురించి చర్చను ప్రారంభించుట (Leading gender sensitivity in teaching-learning processes in school)**

- ఇంతకు ముందు జరిగిన చర్చ ఆధారంగా సౌకర్యకర్త చర్చను నిర్మిస్తారు. ఈ కృత్యంలో సౌకర్యకర్త ఉపాధ్యాయులు భాషల బోధన, గణిత బోధన, విజ్ఞానశాస్త్ర బోధన మరియు సాంఘిక శాస్త్రాలబోధనలో లింగ సునిశితత్వం గురించి గ్రూపులతో చర్చిస్తారు. ప్రతి గ్రూపుకు లింగ సమానత్వం దృష్టితో వర్తమానంలో లింగ సునిశితత్వం పెంపొందే విధంగా తమతమ సబ్జెక్టులకు సంబంధించి 3 లేక 4 వ్యూహాలను తయారు చేయమని సౌలభ్యకర్త చెబుతారు. చివర్లో వీటిని ప్రధానోపాధ్యాయులు అందరి సహకారంతో తయారు చేసిన వాటిని ప్రెజెంట్ చేస్తారు.

**ఈ సెషన్‌ను మరింత అభివృద్ధి దిశగా కొనసాగించడానికి ఈ కింది స్పందనాత్మక ప్రశ్నలను వినియోగించుకుంటారు.**

1. మౌఖిక సంభాషణలలో పాఠ్యపుస్తకాలలో ఒక ప్రత్యేక లింగం పట్ల అగౌరవం (Dishonour) వివక్ష (Discrimination) చూపించారని ఏ విధంగా గుర్తించగలము?
2. లింగ వివక్ష లాంటి ఆందోళనలను (Concenrs) తరగతి పాఠశాల ప్రక్రియలలో తలెత్తకుండా మీరు ఎలా పరిష్కరించగలరు?
3. మీరు ఉపయోగిస్తున్న పాఠ్యపుస్తకాలు వివక్ష లేని లింగ దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయా? ప్రతిఫలిస్తున్నాయా?
4. లింగ భావనలు సమ్మిళితత్వాన్ని (Gender Inclusive) ప్రతిఫలించే విధంగా ప్రధానోపాధ్యా

యులుగా మీరు మీ ఉపాధ్యాయుల తరగతి ప్రక్రియలు / కృత్యాలు ఏ విధంగా రూపకల్పన చేయగలరు?

**సంస్థాగత విద్యాధికారులకు ప్రతిస్పందనాత్మక ప్రశ్నలు**

- మీరు C.R.Pగా, M.E.Oగా, Dy. D.E.Oగా, D.E.Oగా లింగ సునిశితత్వం (gender sensivtive functionary) గురించి మీ స్వీయ ఉద్యోగ అనుభవాన్ని ఎలా నిర్వహిస్తున్నారో ప్రతిస్పందించాలి.
- మీ తదుపరి పాఠశాల సందర్శనలో మీరు 'లింగసమానత్వం' గురించి ఏ అంశాలను పర్యవేక్షణ చేస్తారో వివరించండి. (CRPలు, కాంప్లెక్స్ పరిధిలో, M.E.Oలో మండల పరిధిలో Dy. D.E.Oలు, డివిజన్ పరిధిలో, D.E.Oలు, జిల్లా పరిధిలో.

**సౌకర్యకర్తకు సూచనలు (Notes for the facilitator)**

సౌకర్యకర్త 'బోధనాభ్యసన ప్రక్రియలలో లింగ దృక్కోణాలు దృక్పథాలు' అనే మాడ్యూల్‌ను సబ్జెక్టును లోతుగా అవగాహన చేసుకుంటూ సమగ్రంగా చదవాలి. మాడ్యూల్ / కరదీపిక ఉద్దేశ్యం పునర్బలనం (reinforce) చెందే విధంగా అదనపు కృత్యాలను కూడ జోడించవచ్చును.

**కీలక సందేశాలు (Key Messages)**

- తరగతి గది ప్రక్రియలు అధికంగా లింగ సునిశిత్వం (gender sensitive) పై దృష్టి పెట్టే విధంగా సౌకర్యకర్త ప్రధానోపాధ్యాయులు / పాఠశాల అధిపతులు (school heads) మరియు వ్యవస్థాగత కార్యనిర్వాహకులు (system level functionaries) మాడ్యూల్‌ను లోతైన అవగాహనతో చదవాలి. తరగతి గదిలో మరిన్ని ఉదాహరణలతో ఈ భావనను బలోపేతం చేయాలి.
- 'లింగం' (gender) సామాజికంగా, సాంస్కృతికంగా రూపొందిన భావన అని అర్థం చేసుకోవాలి. వ్యక్తి యొక్క సెక్స్ (sex) నుండి ఈ భావనను వేరుగా చూడాలి.
- లింగ సునిశితత్వం (gender sensitive) ముగ్గురు వ్యక్తులను గురించి మనకు ప్రధానంగా అవగాహన కల్పిస్తుంది. ఆ ముగ్గురు స్త్రీలు (women) పురుషులు (men) లింగ మార్పిడి వ్యక్తులు (transgenders) ఈ ముగ్గురూ ఏ విధంగానూ వివక్షను పాఠశాలల్లో తరగతి గదులలో ఎదుర్కోరాదు.

**కరదీపిక 5 : పాఠశాల విద్యలో కార్యక్రమాలు / పథకాలు**

**(Initiatives in School Education)**

| సెషన్-3 | | |
|---|---|---|
| | కృత్యాలు (Activities) | సమయం |
| 1 | భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ (MHRD) రూపకల్పనచే పథకాలు / విద్యా కార్యక్రమాలపై ప్రధానోపాధ్యాయులకు సంస్థాగత విద్యాధికారులకు సమగ్ర సామర్థ్య నిర్మాణం చేయుట (Capacity building of head teachers and system level functionaries) | 60 ని॥లు |

**కృత్యం 1 : భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ రూపకల్పన చేసిన పాఠశాల విద్యలో కార్యక్రమాలు పథకాలపై (Initiatives in School Education) పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వ్యవస్థాగత / సంస్థాగత విద్యాధికారులకు సమగ్రంగా సామర్థ్య నిర్మాణం చేయుట.**

**పద్ధతి (Method) : పెద్ద సమూహానికి పంచుట – వ్యక్తిగతంగా రాసుకొనుట (Individual nothing)**

- కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన?

**సూచిత సోపానాలు (Suggested Steps)**

- మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ అమలు చేస్తున్న విద్యా పథకాలు / కార్యక్రమాల గురించి పాల్గొన్న శిక్షణార్థులు (ప్రధానోపాధ్యాయులు, వ్యవస్థాగత విద్యాధికారులను) అడుగుతూ సౌకర్యకర్త / శిక్షకుడు చర్చను ప్రారంభిస్తారు. పాఠశాల విద్యలో నాణ్యత మెరుగు పడడానికి ఇవి ఎలా ఉపయోగపడ్డాయో కూడ తెలుసుకుంటారు.
- శిక్షణార్థుల ప్రతిస్పందనల ఆధారంగా సౌకర్యకర్త / శిక్షకుడు పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం, MHRD అమలు చేస్తున్న పథకాల గురించి పరిచయం చేస్తారు. అది ... సమగ్రశిక్ష, పనితీరు సూచికలు (performance grading index) యూడైస్ + షగుణోత్సవ్, మరియు జాతీయ సాధన సర్వే (National Achievement Survey). ఈ చర్చ 10 నుండి 15 నిమిషాలలో పూర్తవుతుంది.
- తర్వాత సౌకర్యకర్త పైన పేర్కొన్న భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ ప్రవేశపెట్టిన కార్యక్రమాలు / పథకాలు గురించి ఒక్కొక్కరిని వ్యక్తిగతంగా రాయమని అడుగుతారు.
- సౌకర్యకర్త శిక్షణార్థులకు A4 సైజు తెల్ల కాగితాన్నిచ్చి కింద ఇచ్చిన పట్టిక (table) లాంటి ఒక డ్రాఫ్ట్ టెంప్లేట్ తయారు చేయమని సూచిస్తారు. పంచి అందుబాటులోకి తెచ్చిన సమాచారం ఆధారంగా పాల్గొన్న శిక్షణార్థులు మరికొన్ని అడ్డగడులు (columns) మరియు నిలువు గడులు (rows) జోడించవచ్చు.

- సౌకర్యకర్త మాడ్యూల్ / కరదీపికలో పేర్కొన్న పథకాల / కార్యక్రమాల వివరాలు, లక్ష్యాలు, ప్రక్రియలు, విధివిధానాలు, గ్రాంటులు / నిధుల గురించి వివరిస్తారు. వీటిని శిక్షణార్థులు తమ పట్టికలో నోట్ చేసుకొని తమ పరిధిలోని పాఠశాలలో ప్రదర్శించడమే కాక అమలుకు సిద్ధమౌతారు.

| పథకం (Initative) | విభాగాలు (Components) | పథకం / విభాగం లక్ష్యాలు | విధివిధానాలు / గ్రాంట్లు |
|---|---|---|---|
| | పూర్వపాఠశాల విద్య | | |
| | గ్రంథాలయం | | |
| | క్రీడల గ్రాంటు | | |
| | సహితవిద్య | | |
| | కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు | | |
| | పాఠశాల భద్రత | | |
| | రంగోత్సవ్ | | |
| | ఆపరేషన్ డిజిటల్ బోర్డ్ | | |
| | పాఠశాల ఆధారిత మదింపు | | |
| | యువజన క్లబ్బులు | | |
| | పర్యావరణ క్లబ్బులు | | |
| | ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు | | |
| | బార్ మరియు క్లస్టర్ రిసోర్స్ కేంద్రాల బలోపేతం | | |
| | పాఠశాల యాజమాన్య కమిటీలు | | |
| | సమగ్రశిక్ష యొక్క లోగో | | |
| యూడైస్ యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ | | | |
| పనితీరు సూచికలు | | | |
| షగుణోత్సవ్ | | | |

| | | |
|---|---|---|
| షగుణోత్సవ్ | | |
| ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులు | | |
| స్వచ్ఛ విద్యాలయ పురస్కారం | | |
| మధ్యాహ్న భోజన పథకం – నూతన విధానాలు | | |
| రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో ఉత్తమ విధానాలు | | |
| – సమగ్రశిక్షా | | |

తర్వాత, సౌకర్యకర్త (facilitator) పాల్గొన్న శిక్షణార్థులను (CRPలు, MEOలు, ప్రధానోపాధ్యాయులు, Dy. DEO లు సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారులు మరియు జిల్లా విద్యాశాఖాధికారులు) వారివారి వ్యక్తిగత కార్యాచరణ ప్రణాళికను అమలు కొరకు తయారు చేయమని చెబుతారు. పెద్ద సమూహానికి కొందిరిన షేర్ చేయమని సౌలభ్యకర్త చెబుతారు.

**సంస్థాగత / వ్యవస్థాగత విద్యాధికారులకు స్పందనాత్మక ప్రశ్నలు**

**HM / CRP (School Complex) MRC (MEO) Division (Dy. DEO) District (D.E.O.)**

పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టిన కార్యక్రమాలు / పథకాలు మీ స్కూల్ కాంప్లెక్స్ / మండల / డివిజన్ / జిల్లాలలో విజయవంతంగా అమలు చేయగలిగామని మీరెలా చెప్పగలరు?

**కీలక సందేశాలు (Key Messages)**

- మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ, పాఠశాల విద్య మరియు అక్షరాస్యతా విభాగం, ప్రవేశపెట్టిన కీలకమైన గుణాత్మక విద్యాకార్యక్రమాల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవస్థాగత విద్యాధికారులు వారి వారి పరిధిలో పథకాల పరిధి, విస్తృతి గురించి సమగ్రజ్ఞానం, అవగాహన పొందాలి.
- సమర్థమైన / ప్రభావంతమైన అమలుకు విద్యాధికారులందరూ కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలి.

**పునర్విమర్శ / సమీక్ష (Consolidation)**

**పాఠశాలలో నాణ్యమైన విద్య మెరుగుగల – పాఠశాల ఆధారిత మదింపు కొరకు నాయకత్వం**

**(Leadership for school based assessment and quality improvement in schools)**

| సెషన్–4 | | |
|---|---|---|
| | కృత్యాలు (Activities) | సమయం |
| 1 | సమీక్ష / సింహావలోకనం – గుణాత్మక విద్యాభివృద్ధికి మరియు పాఠశాల ఆధారిత మదింపు కొరకు నాయకత్వం – కార్యాచరణ ప్రణాళిక తయారీ | 90 ని॥లు |

**కృత్యం 1 : సమీక్ష, సింహావలోకనం (Consolidation) పాఠశాల ఆధారిత అభ్యసనం కొరకు మరియు నాణ్యమైన విద్య మెరుగుదలకు నాయకత్వం**

**పద్ధతి (Method) : సమూహకృత్యం (Group Activity) పెద్ద సమూహంతో పంచుకొనుట (Large group sharing).**

**సూచిత సోపానాలు (Suggested Steps)**

- సౌలభ్యకర్త / ఔకర్యకర్త శిక్షణార్థులను 5 గ్రూపులుగా కూర్చోమంటారు.
- ప్రతి గ్రూపు తాము శిక్షణ పొందిన ఈ కింది 5 కరదీపికలలోని ప్రధాన అంశాలను గురించి చర్చించమని అడుగుతారు.

**పద్ధతి (Method): పెద్ద సమూహానికి పంచుట – వ్యక్తిగతంగా రాసుకొనుట (Individual nothing)**

1. పాఠశాల నాయకత్వం, భావనలు – ఆచరణలు / అనువర్తనాలు Schools Leadership Concepts and Applications).
2. పూర్వ ప్రాథమిక పాఠశాల విద్య (Pre-School Education).
3. పాఠశాలల్లో పూర్వవృత్తి విద్య (Pre-Vocations Education).
4. బోధనాభ్యసన ప్రక్రియలలో లింగ దృక్పథాలు / దృక్కోణాలు (Gender Dimensions in Teaching Learning Process).
5. పాఠశాల విద్యలో పథకాలు / కార్యక్రమాలు (Initiatives in School Education).

- చిన్న సమూహాలలో చర్చించిన అంశాలు గ్రూపు ప్రతినిధులు పెద్ద సమూహానికి ప్రజెంట్ చేస్తారు. పెద్ద సమూహానికి కీలక అభ్యసనాలు ప్రజెంట్ / షేర్ చేసే గ్రూపు నాయకుడైన ప్రధానోపాధ్యాయుడు ఒక పాఠశాల నాయకుడుగా పాఠశాల ప్రక్రియలను విద్యావిషయక అభివృద్ధి దిశగా రూపాంతరం చెందిస్తాడు, వివరిస్తాడు. అలాగే పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలో అనుసంధానించడం, ఎలిమెంటరీ స్థాయి విద్యార్థులకు పూర్వవృత్తి విద్య అవకాశాలు కల్పించడం, పాఠశాలలో లింగ సునిశితత్వ దృక్పథాలను ఉపాధ్యాయులలోను విద్యార్థులలోను కల్పించడం మరియు మానవ వనరులశాఖ ప్రవేశపెట్టి అన్ని గుణాత్మక విద్యా కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయడం.
- సౌకర్యకర్త / శిక్షకుడు పాల్గొన్న శిక్షణార్థులను వారివారి సబ్జెక్టులననుసరించి ప్రధానోపాధ్యాయులను / వ్యవస్థాగత విద్యాధికారులను నాలుగు లేక ఐదు గ్రూపులుగా చేస్తారు. (స్కూల్ కాంప్లెక్స్, మండల, జిల్లా స్థాయిలకు ప్రత్యేక సమూహాలుగా చేస్తారు).
- శిక్షణార్థులు గ్రూపులలో చర్చించాలి. పాఠశాల ఆధారిత మదింపు మరియు వివిధ గుణాత్మక విద్యా కార్యక్రమాలను అనుసంధానం చేస్తూ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తారు. వ్యవస్థాగత

విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్, మండల స్థాయి, జిల్లా స్థాయి అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తారు.

- ఈ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించే సందర్భంలో దార్శనికత, గమ్యాలు / లక్ష్యాలు, నాణ్యమైన విద్యాసాధన వ్యూహాలను జోడిస్తూ దృష్టిలో ఉంచుకొని తయారు చేయాలి.
- చివర్లో సౌలభ్యకర్త శిక్షణార్థులు (వ్యవస్థాగత విద్యాధికారులు తయారు చేసిన అభివృద్ధి ప్రణాళికల ప్రతులను (copies) రికార్డు కొరకు, NISTHA జాతీయ స్థాయిలో NCERTకు షేర్ చేయడానికి తీసుకుంటారు.

**సౌకర్యకర్తకు సూచనలు (Notes for the facilitator)**

కరదీపిక 1 సెక్షన్ 7లో 'పాఠశాల అభివృద్ధి ప్రణాళిక' (School Development Plan) గురించి సంక్షిప్త సమాచారం కలదు. ఈ సెషన్‌ను నిర్వహించే ముందు సౌలభ్యకర్త / శిక్షకుడు కరదీపికలో పాఠశాల అభివృద్ధి ప్రణాళికను గురించి చదవాలి.

| సెషన్-5 | | |
|---|---|---|
| | కృత్యాలు (Activities) | సమయం |
| 1 | ముగింపు (కార్యశాల) సమావేశం | 30 ని॥లు |

**కార్యశాల ముగింపు (Closing of the Workshop)**

**పద్ధతి (Method)** : శిక్షణార్థులచే వ్యక్తిగత పరిపుష్టి (feed back) తీసుకోవడం మరియు కార్యశాల ముగింపు).

**సూచిత సోపానాలు (Suggested Steps)**

- సౌకర్యకర్త / సౌలభ్యకర్త పాల్గొన్న శిక్షణార్థులను వృత్తాకారంలో గాని, అర్థవృత్తాకారంలో గాని సీట్లు ఏర్పాటుచేసి కూర్చోబెడతారు.
- శిక్షణార్థులను / పాల్గొన్నవారిని కొన్ని సెకండ్ల పాటు ప్రశాంతంగా కూర్చొమ్మని సౌలభ్యకర్త సూచిస్తారు.
- పాల్గొన్న వారిని కార్యశాలను నిర్వహించినతీరు గురించి తమ అభిప్రాయాలను తెలుపమని అలాగే భవిష్యత్తు కార్యశాలలను మెరుగు పరచుకోవడానికి సూనచనలు కోరుతారు.
- కార్యశాల నిర్వహణ అధికారి (organising authority) ముగింపు సమావేశాన్ని నిర్వహించి కార్యశాలను ముగిస్తారు.